


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 06-11-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 53 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రైతుబజార్ పరిసరాలను
# పరిశుభ్రంగా ఉంచండి
### - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : రైతుబజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్రపర్యటనలో భాగంగా 68వ వార్డు కార్యాలయాన్ని రైతుబజార్‌ను సందర్శించారు. దోమల వ్యాప్తి నిరోధానికి డ్రెయిన్లను శుభ్రం చేసి ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా పిన్ పాయింట్ ప్రకారం విధులు నిర్వర్తించాలని, డోర్ టు డోర్ పద్ధతిలో తడి - పొడి చెత్త సేకరించాలని పేర్కొన్నారు. రైతుబజార్‌లో కంపోస్ట్ తయారీ, విక్రయకేంద్రాన్ని సందర్శించారు. రైతు బజార్ ప్రాంతంలోని ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి మెరుగుపరచాలని ఎస్టేట్ అధికారిని ఆదేశించారు. ప్రతిపాదనలు సమర్పించామని, మార్కెట్ కమిటీ సహాయ సంచాలకులు ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. అనంతరం శ్రీరాంనగర్, వుడా కాలనీ, రజక కాలనీ, 30 పడకల ఆసుపత్రి పరిసరాలను, సందర్శించి పలు సూచనలు చేశారు. ఖాళీ స్థలాలను పరిరక్షించాలని, స్థల యజమానులను గుర్తించి పరిశుభ్రం చేయించడం, జరిమాన విధించడం చేయాలని ఆదేశించారు. వుడా కాలనీలోని పార్కును సందర్శించి అభివృద్ధికి చొరవ చూపాలని కోరారు. పార్క్‌లో విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ ఎ.ఇ.ని ఆదేశించారు.

డ్రెయిన్లను శుభ్రం చేసి మురుగునీరు నిల్వ లేకుండా చూడడం ద్వారా దోమల వ్యాప్తి జరగకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం 30 పడకల ఆసుపత్రి సందర్శించి పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. స్వచ్ఛ భారత్ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరుతడి - పొడి చెత్తను వేర్వేరుగా విభజించి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ శివాజీ, ఇ.ఇ. నరసింహారావు, ఎసిపి రామలింగారెడ్డి, ఎఎంఓహెచ్ డా॥ జ్యోతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మానందానికి జీవిత సాఫల్య పురస్కారం

దిల్లీ: ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు అకాడమీ 29వ వార్షికోత్సవం సందర్భంగా దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ సందర్భంగా ప్రతిభా పురస్కారాలు తరువాయి 2లో

### ఆసియాకప్ విజేత భారత్



కకామిగహర (జపాన్): భారత హాకీ మహిళలు దుమ్మురేపారు. అబ్బాయిల బాటలోనే నడిచారు.

- *వార్త 8లో...*

## అవినీతికి వ్యతిరేకంగా
# తుపాను రాబోతోంది


- హిమాచల్ పోరు ఏకపక్షమే
- తాను నిజాయితీ యజ్ఞాన్ని కొనసాగిస్తా
- ఎన్నికల ప్రచారంలో మోది



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హిమాచల్ ప్రదేశ్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఆదివారం ఉణలో జరిగిన బీజేపీ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ హిమాచల్ గడ్డకు సేవ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. తాను చాలా ఎన్నికలను చూశానని, చాలావాటిలో పోరాడానని చెప్పారు. గతంలో హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలతో కూడా తనకు సాహచర్యం ఉందన్నారు. ఇక్కడ గాలి ఎటు వీస్తోందోనని తెలుసుకోవలసిన అవసరం లేదని, అవినీతికి వ్యతిరేకంగా తుపాను రాబోతోందని తరువాయి 2లో

## గుజరాత్ క్రిమినల్ కోడ్‌కు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ ఇండస్ట్రియల్ అమెండమెంట్, గుజరాత్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సహా 9 కీలక బిల్లులకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమెద ముద్ర వేశారు. రాష్ట్రపతి భవన్ వర్గాలు మీడియాతో మాట్లాడుతూ.. 8 రాష్ట్రాలకు చెందిన 9 కీలక బిల్లును రాష్ట్రపతి ఆమోదించినట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా 2017 (గుజరాత్ రాష్ట్ర చట్టసవరణ) క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఉండడం గమనార్హం. ఈ చట్టం ద్వారా నిర్భంద ఖైదీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తరువాయి 2లో



## ఆర్మీ తొలి చీఫ్ కరియప్పకు భారతరత్న?



న్యూఢిల్లీ : అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నకు ఆర్మీ తొలి చీఫ్, ఫీల్డ్ మార్షల్ కరియప్ప పేరును సిఫారసు చేసినట్లు సైనిక దళాల చీఫ్ బిపిన్ రావత్ ప్రకటించారు. బిపిన్ రావత్ మాట్లాడుతూ, భారతరత్నకు కరియప్ప అన్ని విధాలా అర్హులని అన్నారు. కర్ణాటకలోని కొడగు జిల్లాలో చదువుకున్న కరియప్ప ఆ తర్వాత సైన్యంలో చేరి ఆర్మీ చీఫ్ గా ఎదిగారని తెలిపారు. భారతరత్నకు కరియప్ప అనర్హుడు అని చెప్పడానికి మనకు ఒక్క కారణం కూడా కనిపించదని, అందుకు ఆయన అర్హుడేనని రావత్ పేర్కొన్నారు. ఎందరినో భారతరత్నతో సత్కరించారని... మన దేశ సైన్యానికి దిశానిర్దేశం చేసిన కరియప్పను కూడా ఆ పురస్కారంతో గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కొడగులో పర్యటించిన బిపిన్ రావత్... ఆర్మీ తొలి చీఫ్ తరువాయి 2లో

## మీవల్ల కాకపోతే తప్పుకోండి : రాహుల్



న్యూదిల్లీ: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని మరోసారి విమర్శించారు. మోదీ ప్రభుత్వం చేపడుతున్న ఆర్థిక విధానాలను తప్పుపడుతూ ఆదివారం ట్వీట్ చేశారు. ఉపయోగంలేని ప్రసంగాలను ఇకనైనా ఆపాలని ఎద్దేవా చేశారు.

అధిక ధరకు వంటగ్యాసు, ఖరీదైన రేషన్.. ఉపయోగంలేని ప్రసంగాలను ఆపండి! ధరలను తగ్గించండి, ఉద్యోగాలు ఇవ్వండి.. లేదంటే ఆ పదవి నుంచి తరువాయి 2లో

## రాష్ట్ర ప్రగతిని రాజకీయం చేయవద్దు
### ఎంఎల్‌సి డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి



విశాఖపట్నం : అనుభవజ్ఞుడు, సమర్ధుడు అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా పయినిస్తోందని వాస్తవాలను గమనించకుండా రాష్ట్ర ప్రగతిని రాజకీయం చేయడానికి కొందరు వ్యక్తులు విమర్శలు చేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటును గమనిస్తే 2014-15 సంవత్సర కాలంలో 8.5 శాతం, 2015-16లో 10.9, 2016-17లో 11.6 శాతంగా నమోదయిందని ఆయన వెల్లడించారు. 2029 సంవత్సరం నాటికి వృద్ధిరేటు 12 శాతం వరకు పెరగాలని లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు.

దీనికి అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి అవసరం అని గుర్తించాలన్నారు. రిక్త హస్తాలతో ఉన్న రాష్ట్రాన్ని ఈ విధంగా ముందుకు తీసుకువెళ్ళడం సామాన్యమైన విషయం కాదని రాజకీయ పండితులు సైతం అంగీకరిస్తున్నారని డాక్టర్ మూర్తి పేర్కొన్నారు. వ్యక్తిగత మనుగడ కోసం రాజకీయ లబ్ధితో చేసే ప్రకటనలకు ప్రజలు విలువ ఇవ్వరని గుర్తించాలన్నారు.

## వెనుకబడిన కులాల అభివృద్ధికి
# మోదీ శ్రమిస్తున్నారు

విజయవాడ : దేశంలో ఎంతో మంది ప్రధానులు పనిచేశారని, ఒక్క ప్రధాని కూడా బీసీ కమిషన్ ఏర్పాటు చేయలేదని, మోదీ హయాంలోనే బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించేలా కృషి చేస్తున్నారని మాజీ కేంద్రమంత్రి, భాజపా మహిళామోర్చా జాతీయ కన్వీనర్ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భాజపా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో 'బీసీ చైతన్య మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ కేంద్ర మంత్రి, భాజపా మహిళా మోర్చా జాతీయ కన్వీనర్ దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జెల్లి మధుసూదన్‌రావులు పాల్గొన్నారు.

ఈ సందరేగా పురందేశ్వరీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వెనుకబడిన కులాలను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసేందుకు ప్రధాని మోదీ అహర్నిశలు క ృషి చేస్తున్నారని తెలిపారు.




### టేకిట్ ఈజీ




బళ్లు ఓడలు.. ఓడలు బళ్లు
ఔతాయంటే ఇదేనేమో మరి!!

## పులివెందులలో జగన్ పర్యటన



- నేటి నుండి ప్రజా సంకల్పయాత్ర ప్రారంభం
- ప్రఖ్యాత పెద్ద దర్గాలో ప్రార్థనలు
- స్వాగతంకు పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఏర్పాట్లు
- 13 జిల్లాల గుండా 3 వేల కిలోమీటర్లు యాత్ర

పులివెందుల : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందులలో పర్యటించారు. హైదరాబాద్ నుంచి విమానంలో కడపకు చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు, అభిమానులు స్వాగతం పలికారు. కడప నుంచి రోడ్డు మార్గంలో పులివెందులకు చేరుకోనున్న ఆయన.. స్థానిక సీఎస్ఐ చర్చిలో, గండి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. తిరిగి కడప వెళ్లనున్న ఆయన.. అక్కడి ప్రఖ్యాత పెద్ద దర్గాలోనూ ప్రార్థనలు చేస్తారు. రాత్రి 8:30 గంటలకు తరువాయి 2లో

# ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పోటీ పరీక్షలు



నరసన్నపేట : ప్రైవేటు పాఠశాలల్లో అభ్యసించే విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వారిలో ప్రతిభను పెంపొంది ంచేందుకు అవకాశం కలుగుతుందని జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు మెట్ట జనార్దనరావు పేర్కొన్నారు. స్థానిక నేతాజీవీధిలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ప్రైవేటు పాఠశాలకు చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థుల నడుమ పోటీ పరీక్షల నిర్వహణకు సమావేశం తీర్మానించింది.

అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా పోటీ పరీక్షలు నిర్వహించేందుకు జనార్దనరావు ప్రతిపాదించగా, సమావేశం ఆమోదం తెలిపింది. విజ్ఞాన ప్రదర్శనలు, గణిత ప్రతిభ పరీక్షల నిర్వహణపై సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

జిల్లాస్థాయిలో విద్యాసదస్సు నిర్వహించేందుకు కూడా నిర్ణయించింది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు గుర్తింపు పొందడం, జిల్లా కేంద్రంలో సంఘం భవన నిర్మాణం అంశాలపై చర్చించిన సమావేశం ఆరు తీర్మాణాలను ఆమోదించింది.

సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి జి.పాపారావు, ఉపాధ్యక్షుడు మామిడి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దాడ రామ్మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి జి.శంకరరావు, ప్రతినిధులు వెలమల భాస్కరరావు, ఐ.గణపతిరావు, కె.వి. శివప్రసాద్, సింహా చలం, అప్పలాచార్యులు, శ్రీధర్‌పట్నాయక్, ఇ.రవి, కె.వి.రమేష్‌బాబు, కె.శాంతా రావు, అప్పలరాజు, కె.వి.అప్పల నాయుడు, ఎస్.జగన్నాథం పాల్గొన్నారు.

# రౌడీలపై పి.డి.చట్టం ప్రయోగిస్తాం

### నర్సీపట్నం ఎ.ఎస్.పి. ఐశ్వర్య రస్తోగి



నర్సీపట్నం : నర్సీపట్నంలో 84 మంది రౌడీలను గుర్తించామని ఎ.ఎస్.పి. ఐశ్వర్య రస్తోగి వెల్లడించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వీరిని మూడు కేటగిరిలుగా విభజించామని, ఎ కేటగిరిలో గుర్తించిన 25 మందిపై నిఘా ఉంచామని వివరించారు. వీరిలో తరచూ నేరాలకు పాల్పడేవారి జాబితా ప్రత్యేకంగా తయారు చేశామన్నారు. మళ్లీ నేరం చేస్తే పి.డి. చట్టం ప్రయోగించి వారిని జైలుకు పంపిస్తామని స్పష్టంచేశారు. అనకాపల్లి పోలీస్ సబ్ డివిజన్ కంటే నర్సీపట్నం ప్రాంతంలోనే ఎక్కువమంది రౌడీలు ఉన్నారన్నారు. మూడు రోజుల కిందట రౌడీలను పిలిపించి సత్ప్రవర్తన కలిగి ఉండాలని హెచ్చరించామన్నారు. వీరిలో ఏడుగురిని బైండోవరు చేయించామన్నారు. నర్సీపట్నంలో ఇటీవలి కాలంలో రౌడీల కారణంగా ఇద్దరు మరణించారని తెలిపారు. దాదా పు 15 మందికి గంజాయి, సెటిల్‌మెంట్, ఇతర వ్యవహారాలతో సంబంధం ఉందన్నారు. రౌడీలకు ఎవరైనా రికార్డులు లేని వాహనాలు ఇస్తే వాటిని కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు. రౌడీలకు దుకాణాల్లో మద్యం అందజేయరాదన్నారు. మద్యం దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా ఈ నియమాన్ని పాటించి సహకరించాలని కోరారు. మద్యం దుకాణాల్లో తాగి, హోటళ్లలో మాంసాహారం తిని అనేకమంది గొడవలకు దిగుతున్నారన్నారు. మద్యం దుకాణాల యజమానులకు రౌడీల ఫొటోలను అందజేస్తామని తెలిపారు. రౌడీలు యువకులను వెంట తిప్పుకుంటున్నట్టు గుర్తించామని, తమ పిల్లలు ఎక్కడ తిరుగుతున్నారో, రాత్రి ఏ సమయానికి ఇంటికి వస్తున్నారో తల్లిదండ్రులు గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అతివేగంతో వాహనాలు నడిపినా, ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. ఇలాంటి వారిని కట్టడి చేయడానికి నిఘా బృందాలను నియమించామని తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

### ఆర్మీ తొలి చీఫ్ కరియప్పకు భారతరత్న?

కరియప్పొపాటు, పద్మభూషణ్, డిస్టింగ్విష్డ్ సర్వీస్ ఆర్డర్ అవార్డ్ విన్నర జనరల్ కొండెదర సుబ్బయ్య తిమ్మయ్య విగ్రహాలను కావేరీ కాలేజీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఇండో- పాక్ యుద్ధం సమయంలో పశ్చిమ సరిహద్దుల్లో సేనలను విజయవంతంగా నడిపించారని కొనియాడారు. ఆ తర్వాత 1949లో కమాండర్ ఇన్ చీఫ్‌గా నియమితులయ్యారు. 5 స్టార్ ర్యాంకింగ్ సాధించిన ఇద్దరు భారత సైనికాధికారుల్లో కరియప్ప ఒకరు. 1947 ఇండో-పాక్ యుద్ధం, 1965 ఇండో-పాక్ యుద్ధంలో కరియప్ప పాల్గొన్నారు. 94 ఏళ్ల వయసులో 1993 మే 15 న బెంగళూరులోని కమాండ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. అలాగే ఆయన కుమారుడు కేసీ కరియప్ప కూడా ఎయిర్ మార్షల్‌గా పనిచేశారు. 1965 ఇండో- పాక్ యుద్ధంలో పాల్గొన్న కేసీ కరియప్ప పాకిస్థాన్ దాడిలో మరణించారు.

### అవినీతికి వ్యతిరేకంగా తుపాను రాబోతోంది

చెప్పారు. ఈ ఎన్నికల్లో సామాన్యులు పోరాడుతున్నారని, నేతలు కాదని తెలిపారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని ప్రజలు ప్రతిజ్ఞ చేశారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో మజా లేదని, కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే పలాయనం చిత్తగించిందని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఇలాంటి ఏకపక్ష ఎన్నికలు మునుపెన్నడూ లేవన్నారు. దీనికి కారణం కాంగ్రెస్ అసలు లక్షణాలను దేశ ప్రజలు తెలుసుకోవడమేనని వివరించారు. సమర్థ ప్రభుత్వం ఎలా పని చేస్తుందో ప్రజలు చూస్తున్నారన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఒక రూపాయి పంపిస్తే, గ్రామాలకు 15 పైసలు మాత్రమే చేరుతోందని రాజీవ్ గాంధీ అన్నారని మోదీ చెప్పారు. మిగిలిన 85 పైసలను ఎవరి పంజా (కాంగ్రెస్ గుర్తు హస్తం) దొంగిలిస్తోందో తెలుసుకోవాలనే తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రోగ నిర్ధారణ మాత్రమే చేసి, మందులు ఇవ్వలేని డాక్టర్లు తమకు అక్కర్లేదన్నారు. ఇప్పుడిక ఏ పంజా అయినా పేదవాడి సంపదపై కన్ను వేయడం సాధ్యం కాదని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్నది ప్రారంభం మాత్రమేనని, అవినీతికి వ్యతిరేకంగా చాలా చర్యలు రాబోతున్నాయని వివరించారు. ఎన్నికలు వస్తూ, పోతూ ఉంటాయని, పదవులు వస్తూ, పోతూ ఉంటాయని, అయితే దేశ ప్రజలకు సేవ చేయడానికే తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు.

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, హిమాచల్ ప్రదేశ్‌లో రాబోతున్న బీజేపీ ప్రభుత్వం కలిసి రాష్ట్రాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు ఈ నెల 8న బ్లాక్ మనీ డేని నిర్వహిస్తే, దేశ ప్రజలు బ్లాక్ మనీ వ్యతిరేక దినాన్ని నిర్వహించుకుంటారని తెలిపారు. తనపై ఎంతగా విమర్శలు గుప్పించినా, తాను నిజాయితీ యజ్ఞాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

### పులివెందులలో జగన్ పర్యటన

ఇడుపులపాయకు బయలుదేరి వెళతారు. సోమవారం నుంచి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టనున్న జగన్‌కు స్వాగతం పలుకుతూ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఏర్పాట్లు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల గుండా 3 వేల కిలోమీటర్ల మేర సాగనున్న వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర సోమవారం ఉదయం నుంచి ప్రారంభకానుంది. ఇడుపులపాయలోని మహానేత వైఎస్సార్ సమాధి వద్ద నివాళులు అర్పించిన అనంతరం జగన్ పాదయాత్రను ప్రారంభిస్తారు. తొలిగా వైఎస్సార్ జిల్లాలో ఏడు రోజులపాటు 100 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తారు. పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు మీదుగా యాత్ర కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుంది. తర్వాత అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాల మీదుగా ఇచ్ఛాపురం వరకు కొనసాగుతుంది.

### గుజరాత్ క్రిమినల్ కోడ్‌కు రాష్ట్రపతి ఆమోదం

కోర్టుతో మాట్లాడేందుకు అవకాశం కల్పిచడం జరుగుతుందని గుజరాత్ అధికారులు తెలిపారు. ఈ చట్ట సవరణ వల్ల కీలక కేసుల్లో శిక్ష పడిన ఖైదీల రక్షణ కల్పించడంతో పాటు, వారిని కోర్టుల చుట్టూ తిప్పే ఇబ్బందులు పోలీసులకు ఉండవని గుజరాత్ అధికారులు అన్నారు. కర్నాటకకు సంబంధించి 2015 నుంచి పెండింగ్‌లో ఉన్న రెండు బిల్లులకు కోవింద్ మోక్షం కల్పించారు. అలాగే కేరళ, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఇండస్ట్రియల్ బిల్లులకు కోవింద్ ఆమోద ముద్ర వేశారు.

### మీవల్ల కాకపోతే తప్పుకోండి : రాహుల్

తప్పుకోండి. అని రాహుల్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

ప్రభుత్వం గత 16 నెలల్లో 19 సార్లు వంటగ్యాసు ధర పెంచింది. దీన్ని విమర్శిస్తూ రాహుల్ ట్వీట్ చేశారు. గత కొంతకాలంగా మోదీ ప్రభుత్వంపై రాహుల్ ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని చెప్పారు. పెద్దనోట్ల రద్దు, వస్తు, సేవా పన్నుల నిర్ణయాలతో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని అన్నారు.

### బ్రహ్మానందానికి జీవిత సాఫల్య పురస్కారం

ప్రదానం చేశారు. సామాజిక సేవలో గురుప్రసాద్, విద్యారంగంలో రావూరి వెంకట స్వామి, వె%ద్య రంగంలో దశరథ రామారెడ్డి, ఆర్థిక రంగంలో మహేశ్ వె%.రెడ్డి పురస్కారాలు అందుకున్నారు.

సినీ నటులు మురళీ మోహన్, తనికెళ్ల భరణి, అలీ, రవిబాబు, సాయికుమార్‌లకు కూడా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోం గవర్నర్ జగదీశ్, కేంద్రమంత్రి మహేశ్ శర్మ, జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ పిఎస్.నారాయణ పాల్గొన్నారు.

# హక్కుపత్రాలను వెనక్కి తీసుకుంటే పోరాటమే

ఇంద్రవెల్లి : పోడు వ్యవసాయం చేస్తు సాగు భూములకు హక్కులు కల్పించాలని, ఎన్నో పోరాటాలతో సాధించుకొన్న అటవీ హక్కు పత్రాలను తీసుకునే ప్రయత్నాలు చేస్తుందని, వెనక్కి తీసుకునే ప్రయత్నాన్ని విరమించు కోకుంటే తిరిగి పోరాటాలు చేస్తామని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు హెచ్చరించారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లా డుతూ..నిజాం ప్రభుత్వ కాలంలో హక్కుల కోసం కుమురం భీం పోరాటం చేశారన్నారు. 1981లో పోడు భూములకు హక్కులు కల్పించాలని ఆదివాసీలు పోలీసు తూటాలకు అమరులయ్యారని గుర్తు చేశారు. 2005లో ఇంద్రవెల్లి మండలం గిన్నెర గ్రామం నుంచి హైదరాబాద్ వరకు ఆదివాసీలు పాదయాత్ర చేయడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ హక్కు పత్రాలు అంద చేయుటకు పార్లమెంట్‌లో చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, పోడు వ్యవసాయంపై నార్నూర్‌లో జరిగిన సభలో అప్పటి ముఖ్యమంత్రి వె%ఎస్ఆర్ దృష్టికి తీసుకెళ్లానని గుర్తు చేశారు. ఎన్నో పోరాటాలతో సాధించుకొన్న అటవీ హక్కు పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి తీసుకుంటామని అసెంబ్లీలో ప్రకటన చేయడం సిగ్గుగా ఉందన్నారు.

అటవీ హక్కు పత్రాలను తీసుకునే క్రమంలోనే వరంగల్ జిల్లాలో గుత్తి కాయల జాతిపై అటవీ శాఖ అధికారులతో దాడి చేయించారన్నారు. ఆదివాసీల జోలికి వస్తే ఆదివాసీలు ఉన్నా ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం తదితర జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆయనతో పాటు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఉయిక సంజీవ్ పాల్గొన్నారు.

# వైభవంగా మహా కుంభ హారతి..

సింహాచలం : అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించి.. మోక్షాన్ని ప్రసాదించు స్వామి అంటూ భక్తకోటి మనసారా శ్రీవేంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. సింహాచలం కొండ దిగువన వరాహ పుష్కరిణిలో పుణ్యనది హారతి కార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. ముందుగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవమూర్తులను సర్వాభరణలతో చూడముచ్చటగా అలంకరించారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రాల మధ్య స్వామిని పల్లకిలో పుష్కరిణి వద్దకు భక్తులు వూరేగింపుగా తీసుకొచ్చారు. తర్వాత ధ్వయ, అష్ట, నక్షత్ర, మహా కుంభహారతిని పుష్కరిణికి సమర్పించారు. రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ పుష్కరిణిలో దీపాలు వదిలి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం ఏర్పాటు చేసిన అరటి దొప్పలు, ప్రమిదలతో భక్తులు పుష్కరిణిలో జ్యోతులు వెలిగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహిళల కోలాటాలు భక్తుల్ని ఆకట్టుకున్నాయి.

# 17 కేంద్రాల్లో త్వరలో సీసీఐ కేంద్రాలు ప్రారంభం



ఏన్కూరు : జిల్లాలో 17 కేంద్రాల్లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ఏర్పాట్లు చేశామని సంయుక్త కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఏన్కూరు పత్తి మార్కెట్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ జరుగుతున్న పత్తి విక్ర యాలు పరిశీ లించారు. రైతుల ద్వారా కొనుగోళ్ల తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేసీ విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో పత్తి దిగుబడులు కొనుగోలు చేసేందుకు వీలుగా 12 జిన్నింగ్ మిల్లులు, 5 కేంద్రాల్లో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఖమ్మం మార్కెట్‌కే కాకుండా పత్తిని దగ్గరలో ఉన్న సీసీఐ కేంద్రాలకు తరలించుకుని గిట్టుబాటు పొందాలని సూచించారు. సీసీఐతో పాటు ప్రైవేటు వ్యాపారులు కూడా పత్తి కొనుగోలు చేస్తున్నారని, గిట్టుబాటు వచ్చే వె%పు దిగుబడులు విక్రయించుకునే అవకాశం ఉంటుందని వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. అన్నీ కేంద్రాల్లో సీసీఐ కొనుగోళ్లు ఈ వారంలో ప్రారంభం అవుతున్నాయన్నారు. కామేపల్లి, కారేపల్లి నుంచి పత్తి దిగుబడులు ఏన్కూరు మార్కెట్‌కు వచ్చేలా మండలాల అధికారులతో మాట్లాడుతున్నామని, ఖమ్మం మార్కెట్‌కు అధికంగా రాకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఏన్కూరు మార్కెట్ చాలా విశాలంగా ఉందని, ఇక్కడ కొనుగోళ్లు పెరిగేలా చర్యలు చేపడతామన్నారు. మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు వ్యాపారులు, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నిర్మల, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలోనే వివాదాలు పరిష్కరించుకోవాలి

### రాష్ట్ర జైళ్లశాఖ డీజీ వినయ్‌కుమార్‌సింగ్



వెల్దుర్తి : వివాదాలు, తగాదాలను గ్రామస్థాయిలోనే ప్రజలు పరిష్కరించుకోవాలి. ముఖ్యంగా యువత చదువుపై దృష్టిసారించి జీవితంలో ఉన్నతంగా రాణిం చేలా శ్రమించాలని రాష్ట్ర జైళ్లశాఖ డీజీ వినయ్ కుమార్ సింగ్ అన్నారు. వెల్దుర్తి మండ లం మాసాయిపేటలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎవరి పనులను వారు చేసుకుంటూ పోతే అభి వృద్ధి దానంతట అదే జరుగు తుందని.. కాకపోతే అంకిత భావంతో వ్యవహరించా లన్నారు. ఎన్నికల్లో కొందరు ఓట్ల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుచేస్తున్నారని.. గెలిచిన అనంతరం ఖర్చు చేసినవి సంపాదించు కోవడానికే ఆరాట పడు తున్నారు తప్ప ప్రజాసేవ చేయడానికి కాదన్నారు. డబ్బులు, మద్యం తీసుకోకుండా గ్రామంలో చర్చించి మంచి అభ్యర్థికి ఓట్లు వేసి ఎన్నుకోవడం ఎంతో ఉత్త మం అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో సీసీ కెమెరాలను ప్రాంరభించి.. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సిటిజన్ ఫోరం జిల్లా సమన్వయకర్తలు కంచి మధుసూదన్, రామ స్వామి, నాగరాజు, మాసాయిపేట సర్పంచి మధు సూదన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సిద్దిరాములు గౌడ్, శివాజి యుత్ అసోషియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, యువకులు, పాల్గొన్నారు.

# కార్తీక సందడి.. కాగడహారతి



శాంతినగర్: కార్తీకమాసంలో చివరి శుక్రవారం కావడంతో జిల్లా కేంద్రంలోని గోపాలకృష్ణమఠం భక్తులతో కిటకిటలాడింది. శివ, కేశవుల నామ స్మరణతో ఆలయం మారుమ్రోగింది. భక్తులు కాను కగా సమర్పించిన తులసీదళాలు, పూల మాలలు, రూ.2 వేలు, 500 నోట్లతో అలంకరించిన గోపాల కృష్ణుడి విగ్రహం భక్తులకు కనువిందు చేసింది. మఠాధిపతి యోగానంద సరస్వతి సమక్షంలో ఆలయ పూజారులు ఉదయం 5 గంటల నుంచి అభిషేకం, కాగడ హారతి, భజన, లింగాష్టకమ్, హరి నామ జప పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం కిటకిటలాడింది. వందలాది మంది భక్తులు సామూహికంగా కాగడ హారతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భజన పాటలతో మహిళా భక్తులు తన్మయత్వం చెంది నృత్యాలు చేశారు. పూజారులకు ఉసిరికాయ దీపాలు, ధన ధాన్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నిండు నూరేళ్లు సౌభాగ్యంతో వర్ధిల్లాలని భగవంతుని వేడుకున్నారు. మఠం ఆవరణలో ఉన్న ఉసిరి, తులసీ చెట్ల వద్ద దీపాలు వెలిగించి విష్ణుమూర్తి, లక్ష్మీదేవి కల్యాణం చేశారు. మహిళలు ఒకరికొకరు పసుపు కుంకుమలు ఇచ్చి పుచ్చుకుంటూ తమ జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతున్ని మనసారా కోరు కున్నారు.

మంగమఠంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పండితుడు సంతోష్‌శర్మ వేద మంత్రో చ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ పసుపు కుంకుమలు నిండునూరేళ్లు చల్లంగా ఉండాలని వేడుకున్నారు.

# నేడు ఎన్ఎంఎంఎస్ఈ, ఎన్‌టీఎస్ఈ పరీక్షలు

శాంతినగర్ : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్, నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్ఎంఎంఎస్ఈ, ఎన్‌టీఎస్ఈ) పరీక్షలు ఈనెల 5న జరుగుతాయని జిల్లా విద్యా శాఖాధికారి రవికాంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులు తమ తమ హాల్‌టికెట్లను వెబ్‌సైట్ హెచ్‌టీటీపీ: //బీఎస్ఈ. తెలంగాణ. జీవోవీ.ఇన్ నుంచి పొందవచ్చని సూచించారు. ఈనెల 1వ తేదీనే వీటిని వెబ్‌సైట్‌లో పెట్టినట్లు తెలిపారు.

### మంత్రి గంటాను కలసి రిప్రజెంటేషన్ ఇచ్చిన

## నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ సంఘ సభ్యులు



విశాఖపట్నం : ఆదివారం ఉదయం మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు మహావిశాఖ నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ సంఘ సభ్యులు కలసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, జివిఎంసి పరిధిలో చేసిన గ్రాంటు పనులకు జిల్లా కలెక్టర్‌తోను మరియు సంబంధిత అధికారులతోను త్వరలో మాట్లాడతానని, మరియు ఇసుక కొరత గురించి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మరియు మన జిల్లా మైన్స్ అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమములో అధ్యక్షులు వీరారెడ్డి, ప్రధానకార్యదర్శి గొంప చంద్రమౌళి, కన్వీనర్ రాజన వెంకటరావు, ఉపాధ్యక్షులు రంధి సాధురావు, కార్యనిర్వాహక కార్యదర్శి సనపల వరప్రసాద్, జాయింట్ సెక్రటరీ నారాయణరావు అడ్వాసర్స్ షైక్ సిలార్, పిల్లా సూరిబాబు, నూకరాజు మోహనకృష్ణ, సభ్యులు అశ్వనీకుమార్ తదితరులు పెద్దఎత్తున కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

## *నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి*

గుంటూరు : విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎన్‌సీసీ గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ బి.హరికృష్ణనాయుడు అన్నారు. యనమదలలోని ట్రిపుల్ ఆర్ పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న సీఏటీసీ-8 శిబిరాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన, జాతీయ సమైక్యత, లౌకికభావన, క్రీడాస్ఫూర్తి, దేశభక్తి, వంటి లక్షణాలకు ఎన్‌సీసీ చక్కని ఉపకరణమని పేర్కొన్నారు.

# రౌడీ షీటర్లు అరాచకాలకు పాల్పడితే చర్యలు తప్పవు ..

### ఎయిర్ పోర్ట్ సి.ఐ ఎన్ .వి. ప్రభాకర్ ..



కంచరపాలెం : ఇటివలే నగరంలో చోటు చేసుకుంటున్న ఘటనలకు సంబందించి పోలీసుల ప్రత్యేక దృష్టి సారించారు. అందులో బాగంగా ఎయిర్ పోర్టు సి.ఐ ఎన్.వి. ప్రభాకర్ స్థానిక రౌడీ షీటర్ల కదలికలపై నిఘాపెట్టారు.

ఆదివారం ఉదయం సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహం చారు. అందులోభాగంగా మర్రిపాలెం, శివనగర్ , రైల్వే క్వాటర్స్, శ్యామ్ నగర్ తదితర ప్రాంతల్లో నివాశముంటున్న పాత నేరస్తులా స్థితి గతులను తెలుసుకుంటున్నారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లడుతూ రౌడీ షిటర్లలో మార్పురావాలని అన్నారు. మార్పు రాలేని రౌడీ షిటర్లపై ప్రత్యేక దృష్టి సారించామని ఇప్పటికి రౌడీ షిటర్లలో మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తమని హెచ్చరించారు. సమస్యత్మక ప్రాంతల్లో నిత్యం గస్తి ఎర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్.ఐ. సిబ్బంది పాల్గున్నారు .

# 37 వార్డ్ పరిధిలో

## ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమం



విశాఖపట్నం : 37 వార్డ్ పరిధి నీలకంఠ నగర్ గ్రామమంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా 37 తెలుగుదేశం పార్టీ వార్డ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు అద్వర్యంలో తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేసి స్వర్గీయ అన్న నందమూరి తారకరామరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పేద ప్రజలకు అండదండ తెలుగుదేశం పార్టీనని నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపిస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారికి మనం అండదండ గా నిలవాలని కోరారు . అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులకు సన్మానం చేసారు. అనంతరం గంకల అప్పారావు నీలకంఠ నగర్, బాపూజీనగర్, రామకృష్ణానగర్, శివలింగ పురం తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వారి సమాస్యలను అడిగితెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అవలనారాయణ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు గండి దేవుడమ్మ, రొంగలి మహేశ్వరరావు, సిరసపిల్లి సత్యనారాయణ రాజు, వడ్డే సత్యనారాయణ, బోకం స్వామి, మోర్త రాజారావు, ఈతలపక చంటి, కడగాలి స్వామి, శకుంతల, కనకరత్నం, పద్మవతి, తదితరులు పాల్గొన్నారు

## రబీలో ఆరుతడి పంటలకు నీరు : మంత్రి

విజయవాడ : రబీలో ఆరుతడి పంటలకు నీరిచ్చేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేటలో విలేకర్లతో మాట్లాడుతూ సాగర్ కుడి కాలువను ఆనుకొని వరి తప్ప మరే ఇతర పంటలు పండించడానికి వీలులేని భూములకు సాగునీటి విడుదలపై సీఎం చంద్రబాబునాయుడు, జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో చర్చిస్తానన్నారు.

అయితే కుడి కాలువ పక్కన కొంత మంది రైతులు వరి తప్ప మరే ఇతర పంటలు సాగు చేసినా కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి విజ్ఞప్తి మేరకు తాను క ృషా? బోర్డుకు, జలవనరుల మంత్రి ఉమాకు ఆయా రైతుల పరిస్థితులు తెలియ జేశామన్నారు.

పాదయాత్ర పేరుతో పారిపోతున్నాడు: జగన్ పాదయాత్ర పేరుతో అసెంబ్లీ నుంచి పారిపోతున్నాడని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు.

తన పాదయాత్రకు రక్షణ కల్పించాలని తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ప్రజలలో తిరిగే నాయకుడ్కైతే ప్రజలే రక్షణ కల్పిస్తారన్నారు.

శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసుల సూచనల ప్రకారం జగన్ పాదయాత్ర కొనసాగించాలన్నారు.

## వృద్దురాలికి పోలీసుల చేయూత ..



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ ఎన్ఏడీ కుడలిలో మూడు రోజులుగా తిండి తిప్పలు లేకుండా ఉన్న వృద్దురాలిని గుర్తించిన ఎయిర్ పోర్టు సి.ఐ ఎన్.వి ప్రభాకర్ వృద్దురాలికి సపర్యలు చేసి కరాస వద్ద నున్న వృధాశ్రమంలో చేర్పించారు. వృద్దురాలికి సంబందించి పుర్తి వివరాలు సేకరించే దిశగా చర్యలు చెపడతామని ఈ సందర్భంగా అయన తెలిపారు.

# ఆరోగ్యం, విజ్ఞానం కోసం వేడుకలు

విజయవాడ: ఆరోగ్యం, విజ్ఞానంతో కూడిన వేడుకలు సమాజంలోని సామాజిక స్పృహను పెంపొందిస్తాయని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. నున్న మామిడి తోటల్లో కార్తీక వన మహొత్సవం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత మొక్కలు నాటి వనం-మనం కార్యక్రమంపై అవగాహన కల్పిచారు. సహపంక్తి భోజనాలు చేసి పండుగల ప్రాధాన్యత వివరించారు. పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవడం మన కర్తవ్యం అన్నారు. కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో భోజనాలు చేయడం, ఆటపాటలతో మమేకం కావడం సామాజిక సేవకు దోహదపడుతుందని వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా అధికారుల్లో మరింత మానసిక ఉత్సాహం పెరుగుతుందని చెప్పారు. ఈ నెల5న స్వయం సహాయక సంఘాలతో మొక్కలు నాటడం, 6న ఉపాధి హామీ కూలీలతో పంచాయతీల్లో, 7న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో, 8న అన్ని పరిశ్రమలు, కారాగారాల్లో, 9న సాంఘిక సంక్షేమ వసతిగ ృహాలు, 10న అంగన్‌వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రా పేపరు మిల్లు, భద్రాచలం పేపరు మిల్లు అటవీశాఖ ఆధ్వర్యంలో మూడు కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు.

# మళ్ల విజయ్ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన

### వై.ఎస్.ఆర్.సి.పి. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ గాంధీ




విశాఖపట్నం : నగర్ వై.ఎస్.ఆర్.సి.పి. అధ్యక్షుకునిగా రెండో సారి నియమితులైన మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గం సమానవ్యకర్త మళ్ల విజయ్ ప్రసాద్‌ను అయన నివాసంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ గాంధీ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి పుష్పాగుంచం అందజేసి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసారు. కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, పార్లమెంట్ ప్రెసిడెంట్ తైనాల విజయకుమార్, నగర్ అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ నాయకత్వంలో విశాఖ వై.ఎస్.ఆర్.సి.పి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యకతం చేసారు. కొండా రాజీవ్ గాంధీతో పాటు యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మాసిపోగు రాజు, దక్షిణ నియోజక వర్గం అధికార ప్రతినిధి గుత్తుల నాగభూషణం, 23 వార్డ్ ప్రెసిడెంట్ అలమండ విజయ్, పద్మలత, స్మిత్, జమీల్, సాయి తదితరులు కలిసి మళ్ల విజయ్ ప్రసాద్ గారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## రాంపురంలో సెల్ టవర్ ఏర్పాటు చేయ్యవద్దని

### ఎం.పి.పి. సర్పంచ్‌ల ఇంటిని ముట్టడించిన గ్రామాస్తులు



పెందుర్తి : రాంపురం గ్రామంలో ఎం.పి.పి రెడ్డి వరలక్ష్మి తన తండ్రి స్దలంలో జీయో సెల్ టవర్ ఏర్పాటు చేయించడంతో గ్రామాస్తులు ఆమెపై శీవతాండం చేసారు. ప్రజలకు ఆరోగ్యనికి నష్టం కలిగించే సెల్ టవర్ ఏర్పాటు చేయ్యవద్దని ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా సరే ఎం.పి.పి రెడ్డి వరలక్ష్మి, ఆమె భర్త రాంపురం సర్పంచ్ రెడ్డి నారాయణరావులు కలసి గ్రామంలో అక్రమంగా సెల్ టవర్ నిర్మాణానికి అనుమతిని ఇవ్వడంతో గ్రామస్తులు ఆదివారం వీళ్ల ఇంటిని ముట్టడించి విరితో వాగ్యుద్దనికి దిగారు. దీనితో ఎం.పి.పి ఇంటి వద్ద చాలా సేపు ఉద్రిత్త వాతవారణం నెలకోంది. ఒక దశలో కోంత మంది సర్పంచ్ రెడ్డి నారాయణ రావును షార్టు కాలార్ పట్టుకుని ఈ విషయంమై నిలదీసారు. దీనితో రెడ్డి నారాయణరావు అనుచరులకు, గ్రామస్తులకు వాదోపావాదాలు చోటు చేసుకున్నాయి. దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామాస్తులను చేదరగోట్టారు. ఇదిలా ఉండగా సెల్ టవర్ నిర్మాణానికి, టవర్ పని చేయడానికి అవసరమైన కరెంటు లైను వేసేందుకు రాంపురం మెయిన్ రోడ్డు నుంచి కరెంటు స్తంబాలు వేసేందుకు విద్యుత్ సిబ్బంది ఆదివారం ఉదయం నుంచి పనులు ప్రారంభించారు. ఈ విషయం తెలుసు కున్నా స్త్రీలు, గ్రామాస్తులు ఈ పనులను ఆడ్డగించారు. దీనితో ఈ ప్రాంతంలో కూడ చాలా సేపు ఉద్రిత్త వాతవరణం నెలకోంది. దినిపై గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఇష్టం లేకుండా కేవలం గ్రామా సర్పంచ్ రెడ్డి నారాయణరావు, ఆమె భార్య పెందుర్తి ఎం.పి.పి. రెడ్డి వరలక్ష్మి ఆమోదాం మేరకే మా గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని, దీన్ని మేము అడ్డుకుంటామని మహిళలు హెచ్చరించారు.

### నవంబర్ 9,10,11న ఢిల్లీలో జరిగే మహావడావ్‌కు

# బయలుదేరివెళ్ళిన విశాఖపట్నం సిఐటియు కార్యకర్తలు

ఘనంగా వీడ్కోలు పలికిన సిఐటియు నగర నాయకులు

విశాఖపట్నం : బిజెపి, టిడిపి ప్రభుత్వాల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 9,10,11 తేదీలలో న్యూఢిల్లీలో లక్షలాది మందితో జరిగే "మహాపడావ్"ను (మహాధర్నా) జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మికసంఘాలు, ఉద్యోగఫెడరెషన్లు పిలుపునిచ్చాయి. ఈ మహాపడావ్‌కు పాల్గొనేందుకు విశాఖపట్నం నుండి సిఐటియు నాయకులు, కార్యకర్తలు ఈ రోజు ఉదయం సమతా ఎక్స్‌ప్రెస్‌కు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీ వెళ్ళిన సిఐటియు నాయకులకు ఈ రోజు విశాఖ రైల్వే స్టేషన్‌లో సిఐటియు విశాఖ నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ స్వదేశీ పేరుతో కేంద్రంలో అధికారానికి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలే అవలంభిస్తున్నది. బ్యాంకు, ఇన్సూరెన్స్, టెలికాం, రైల్వే, బొగ్గు, ఆయిల్, ఎయిర్‌ఇండియా వంటి ముఖ్య రంగాలలో నూరు శాతం ప్రైవేటీకరణకు పూనుకున్నది. కార్మిక హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్‌లను తెస్తున్నది. కార్మికుల పిఎఫ్, పెన్షన్ డబ్బులను షేర్‌మార్కెట్‌లో పెడుతున్నది. పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానాన్ని అమలు చేస్తున్నది. అసంఘటితరంగ కార్మికులకు సమగ్రచట్టం ఇప్పటి వరకు తేలేదు. కేంద్రం తెచ్చిన పెద్దనోట్ల రద్దు, జిఎస్టీ వంటి చర్యలు ఉద్యోగ, కార్మికుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపాయి. దేశవ్యాప్తంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు



మరియు మన రాష్ట్రంలో కార్మిక సంఘాలు ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని నిర్ణయించాయి. దీనిలో భాగంగా నవంబర్ 9,10,11 తేదీలో ఢిల్లీలో జరిగే మహాపడావ్ (మహాధర్నాను) జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.

ఈ రోజు ఢిల్లీ బయలుదేరి వెళ్ళిన వారిలో సిఐటియు నగర కార్యదర్శులు బి.జగన్, ఎం.సుబ్బారావు, జి.అప్పలరాజు, నగర నాయకులు ఎం.రాంబాబు, ముతా, పోర్టు స్టీవ్‌డోర్, ఆటోనగర్ కార్మికులు సుమారు 50మంది వున్నారు.

## రాష్ట్రస్థాయి బధిరుల అథ్లెటిక్స్ పోటీల ప్రారంభం

భానుగుడి: మూడో ఆంధ్రా బధిరుల రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు 13 జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు హాజరయ్యారు. రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు జాతీయస్థాయిలోనూ ప్రతిభ చూపాలన్నారు. క్రీడాకారులకు ఏడీ కేవీవీ సత్యనారాయణ భోజన, వసతి సౌకర్యాలు కల్పించారు. రాష్ట్ర బధిరుల క్రీడల సంఘం అధ్యక్షుడు ఎం.వాసుదేవరెడ్డి, జనరల్ సెక్రటరీ వ్కె.సీతారామప్రసాద్, జిల్లా సంఘం అధ్యక్షులు ఎ.త్రిమూర్తులు, వ్కె.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## డ్రగ్స్ ముసుగులో యువత

అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదకద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ముసుగులో యువత జీవితాలను, ప్రాణాలను బలిగొంటున్న మాదకద్రవ్యాల (ఓపియాడ్స్) మహమ్మారిని రూపుమాపడానికి అమెరికా ఎట్టకేలకు ఒక ముందడుగు వేసింది. అమెరి కా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ఈ ఓపియాడ్ మహమ్మారిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు తమ శక్తియుక్తులను ఉపయోగించి ఈ మహమ్మారిని రూపుమాపాలని ఆయన ఆదేశించారు. ఓపియాడ్ సంక్షోభాన్ని వివరిస్తూ- ఇవి మోతాదు మించడం వల్ల గత ఏడాది 64 వేల మంది మరణించారని, సగటున రోజుకు 175 మంది, గంటకు ఏడుగురు ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. మన సమాజాలను ఈ మహమ్మారి నుంచి విముక్తం చేయాలని, మన తరంతోనే ఇది అంతమైపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓపియాడ్స్ వాడకాన్ని అరికట్టడంపై ట్రంప్‌కు ఉన్న చిత్తశుద్ధి ఎంత అనే విమర్శలు కూడా వెంటనే వచ్చాయి. ఈ మహమ్మారిని అరికడుతామని ప్రకటించారే తప్ప, ఇందుకు నిధులు కేటాయించలేదని విమర్శకులు అంటున్నారు. సరిహద్దు ఆవల నుంచి ఈ మాదక ద్రవ్యాలు అమెరికా వీధుల్లోకి ప్రవహిస్తున్నందు వల్ల మెక్సికో సరిహద్దు దగ్గర గోడ కడుతాన ని కూడా ట్రంప్ ఇదే సందర్భంగా అన్నారు. చైనా నుంచి దిగుమతి అవుతున్న ఒక రకమైన మాదక ద్రవ్య ఔషధాన్ని కూడా నిషేధించవచ్చు. ట్రంప్ అంతరంగంలో ఏమి ఉన్నప్పటికీ ఈ మహమ్మారిని అరికట్టాలని ప్రభుత్వ సంస్థలను ఆదేశించడం హర్షణీయమే. అమెరికా సమాజాన్ని పీడిస్తున్న ఈ సమస్యను గుర్తించి ఆదేశాలు జారీ చేయడం నిష్ప్రయోజనం మాత్రం కాదు. అమెరికా సమాజం ఉద్యమ స్థాయిలో మాదక ద్రవ్యాలపై పోరాటం సాగించడానికి ఇది ఆరంభం కావాలె. ఓపియాడ్ సంక్షోభం అమెరికా సమాజాన్ని ముంచెత్తిన తీరు వర్ధమాన దేశాల ప్రజలు కూడా గమనించదగినది. కొన్ని రకాల మాదక ద్రవ్యాలను వైద్యులు ఔషధాలుగా రోగులకు సూచిస్తున్నారు. వీటిని నొప్పి నివారణ ఔషధాలుగా వాడటం మొదలైంది. రోగులు ఔషధంగా సేవించి, ఆ తరువాత దానికి బానిసల వుతున్నారు. క్రమం గా వైద్యుల సూచన లేకుండానే వీటిని వాడుతున్నా రు. రోగులు కాకపోయినప్పటికీ, అక్రమంగా అనేక మంది వీటిని వాడుతూ వ్యసనపరులవుతున్నారు. ఓపియాడ్ వాడకం పెరుగడం వెనుక పకడ్బందీగా సాగిన వ్యాపార పన్నాగం ఉన్నది. 1996-2001 మధ్యకాలంలో ఒక ప్రముఖ ఔషధ కంపెనీ వైద్యులకు నలభైకి పైగా సదస్సులను ఏర్పాటు చేసింది. సుందర ప్రదేశాలలో ఏర్పాటుచేసిన ఈ సదస్సుల లో కొత్త ఔషధం అంటూ ఆక్సికాంటిన్ అనే మాద కద్రవ్యాన్ని ప్రవేశ పెడుతున్నట్టు చెప్పింది. వారికి అనేక విధాల కానుకలతో ప్రలోభ పెట్టింది. ఆ తరువాత వైద్యులు ఈ కొత్త ఔషధాన్ని రోగులకు సూచించడం ప్రతి ఏటా భారీగా పెరిగింది. ఈ ఔష ధ సంస్థ వ్యాపారం విజయవంతం అయ్యే కొద్దీ అమెరికా సమాజం విషాదంలో కూరుకుపోయిం ది. ఔషధాల రూపంలో వచ్చిన పడిన ఈ మాదక ద్రవ్యాలు చట్టవిరుద్ధమైనవి కాకపోవడంతో అరికట్టడం కష్టమైపోయింది. మొదట క్యాన్సర్ రోగుల కు బాధా నివారిణిగా మొదలు పెట్టి ఇప్పుడు దగ్గు మొదలుకొని అనేక రోగాలకు వీటిని వైద్యు లు సూచిస్తున్నారు. ఈ ఔషధాలు తుపాకుల కన్నా ఎక్కువ ప్రమాదంగా తయారయ్యాయి అనే వాదన కూడా ఉన్నది. అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదక ద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇక పంజాబ్ సమస్య ప్రత్యేకంగా చెప్పుకోవలసిందే.

# ఇవాంకా కోసం ఫలక్‌నుమాలో డిన్నర్



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ త్వరలో భారత్ రానున్నారు. ఈ సందర్భంగా ఆమె నవంబర్ 28, 29న హైదరాబాద్‌లో పర్యటిస్తారు. ఇవాంకా హైదరాబాద్ రానున్న సందర్భంగా ఆమె కోసం తాజ్ ఫలక్‌నుమాలో డిన్నర్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ అధికారులు, అమెరికాకి చెందిన సీక్రెట్ సర్వీస్ బృందంతో కలిసి ఫలక్‌నుమాను సందర్శించారు. ఫలక్‌నుమా ప్యాలెస్‌కు అనుసంధానంగా ఉన్న మార్గాల్లో హై అలర్ట్ ప్రకటించారు. జీఈఎస్ (గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్ సమిట్)లో పాల్గొనేందుకు ఇవాంకా హైదరాబాద్ రానున్నారు.

ఇవాంకా పర్యటన ముగిసేంతవరకు మాదాపూర్‌లోని రహేజా మైండ్ స్పేస్‌లో బస చేస్తారు. ఇవాంకా కోసం దాదాపు 500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రత కోసం ఆక్టోపస్ కూడా బరిలోకి దిగనుంది. ఇప్పటినుంచే ఫలక్‌నుమా పరిసర ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు పనులు చేపడుతున్నారు.

# ప్రసంగిస్తూ కోటు విప్పేసిన ట్రంప్



టోక్యో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ప్రస్తుతం ఆసియా పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జపాన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన యోకొటా ఎయిర్‌బేస్‌లో అమెరికా, జపాన్ దళాలను ఉద్దేశిస్తూ ప్రసంగించారు.

అయితే ఆయన ప్రసంగిస్తున్న సమయంలో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ప్రసంగ సమయంలో తాను వేసుకున్న సూట్ జాకెట్‌నువిప్పేసి బాంబర్ జాకెట్‌ను వేసుకున్నారు. దాంతో ఈ వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వె%రల్ అవుతోంది.

ట్రంప్ ప్రసంగిస్తూ.. అమెరికాను తప్పుబట్టే హక్కు ఏ దేశానికీ లేదని అన్నారు. ప్రసంగం పూర్తయ్యాక మీడియాతో మాట్లాడుతూ.. ఈ పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కూడా కలవాలనుకుంటున్నట్లు తెలిపారు. ఉత్తర కొరియా సమస్యను పరిష్కరించే విషయాన్ని పుతిన్‌తో చర్చించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఆసియా పర్యటనలో భాగంగా ట్రంప్ దక్షిణ కొరియా, వియత్నాం, ఫిలిప్పీన్స్, చైనాలో పర్యటించనున్నారు.

# ఎయిర్‌పోర్ట్‌లో ఐసిస్ ఉగ్రవాది అరెస్ట్?



ముంబయి: ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆదివారంఉగ్రవాద వ్యతిరేక దళ అధికారులు ఐసిస్ అనుమానితుడిని అరెస్ట్ చేశారు. అతన్ని అబు జైద్‌గా అధికారులు గుర్తించారు. ఇతను దుబాయ్‌లో ఉంటూనే పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన యువకులతో ఐసిస్ నెటవర్క్ నడుపుతున్నట్లు వెల్లడించారు.

గతంలో బిజనోర్, యూపీలో అరెస్టైన అనుమానితులతో కూడా టచ్‌లో ఉంటున్నట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు. ముంబయి చేరుకునే వరకు పోలీసులు అబుని ట్రాక్ చేస్తూ ఎట్టకేలకు ఎయిర్‌పోర్ట్‌లో అరెస్టు చేశారు. గత వారం కేరళలోని కన్నూరుకి చెందిన ఐదుగురు అనుమానితుల్ని పోలీసులు పట్టుకున్నారు.

# 11 మంది యువరాజులు అరెస్టు



రియాద్ : పదకొండు మంది యువరాజులుతో పాటు మంత్రులు, మాజీ మంత్రులు, ఓ బిలియనీర్‌ను సౌదీ అరేబియా ప్రభుత్వ అరెస్టు చేసింది. రాజుగా మహ్మద్ బిన్ సల్మాన్ పగ్గాలు చేపట్టిన అనంతరం శనివారం కొత్త అవినీతి నిరోధక కమిషన్‌ను సౌదీ ప్రారంభించింది. కమిషన్ కొలువుదీరిన కొద్ది గంటల్లోనే అరెస్టులు జరగడం గమనార్హం.

అంతకుముందు సౌదీ నేషనల్ గార్డ్ హెడ్, నేవీ చీఫ్, ఆర్థిక శాఖ మంత్రులను సల్మాన్ పదవుల నుంచి తొలగించారు. కొత్త కమిషన్ పాత కేసులను తిరగదోడిన నేపథ్యంలోనే ఈ అరెస్టులు జరిగాయని సౌదీ ప్రభుత్వ మీడియా సంస్థ అల్ అరేబియా పేర్కొంది. అత్యుత్తమ స్థానాల్లో ఉండి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన వ్యక్తులను ప్రభుత్వం వదిలిపెట్టబోదని ఈ సందర్భంగా తెలిపింది.

## వాళ్లను నడిరోడ్డుపై ఉరి తీయాలి

భోపాల్ : వాళ్లకు భూమ్మీద జీవించే హక్కు లేదు. అటువంటి వాళ్లను నడి రోడ్డు మీద అందరూ చూస్తుండగా ఉరితీయాలి. అటువంటి వ్యక్తులు సమాజంలో ఉండటానికి ఎటువంటి అర్హత లేదని భోపాల్ గ్యాంగ్‌రేప్ బాధితురాలు డిమాండ్ చేశారు. ఘటన మూడు రోజులు తరువాత ఆమె తొలిసారి మీడియాతో మాట్లాడారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థినిపై మంగళవారం నాడు నలుగురు యువకులు మూడు గంటలపాటు గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డ సంగతి తెలిసిందే. ఘటనా స్థలానికి దగ్గరలోనే హబీబ్‌గంజ్ పోలీస్ స్టేషన్ ఉన్న పోలీసులు బాధితురాలిని కాపాడలేకపోయారు. తనను కిడ్నాప్ చేసేందుకు దుండగులు ప్రయత్నిస్తున్న సమయంలో అక్కడే ఉన్న పోలీసులు కళ్లు మూసుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## కవి సమయం

# లోకం - లోకం

చేతకాని లోకం,
ఊతలేని లోకం
అంతా నాదే అంటుంది
ఏది తనది కాకున్నా...
కళ్లు లేని లోకం
చెవులు లేని లోకం
నోరు పెంచిందా
ఊరు పెంచింది
హద్దు లేని లోకం
సద్దులేని లోకం
'వద్దు-వద్దు' అంటున్నా
వదలిపోని లోకం
చింతలున్న లోకం
పొంతలున్న లోకం
వంతులేసే లోకం
గంతులేసే లోకం
లోకులున్న లోకం
కాకులున్న లోకం
క్రేకులున్న లోకం
బ్రేకుల్లేని లోకం

...(సశేషం)...

కవిత రచన :
శ్రీ స్వామి అప్పాజి భగవాన్

# పంచాంగం

మాసం : కార్తీక, తిథి : బహుళ పాడ్యమి ఉ.9.27; కృత్తిక రా.1.51; మ.వ.2.30ల 4.01

**సోమవారం 06-11-2017**

**మేషం:** వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. **వృషభం** :వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. మీ చుట్టు ప్రక్కల వారితో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** :ఇతరులతో అతిగా మాట్లాడటం మీ శ్రీమతికి నచ్చకపోవచ్చు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు సదవకాశాలు లభిస్తాయి. ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లాసంగా గడుపు తారు. దైవ దర్శనాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. **కర్కాటకం** : బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగిపోగలవు. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. **సింహం** : సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందుతాయి. **కన్య** : మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవరపరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. రుణాలు , చేబదుళ్ళు ఇచ్చే విషయంలో జాగ్రత్త వహించండి. **తుల** : ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారాల అభివృద్ధికి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తితో పాటు అవకాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. **వృశ్చికం** : స్త్రీలకు నరాలు, పొట్టకాళ్ళకి సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మ విశ్వాసంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అందజేస్తారు. **ధనుస్సు** : రవాణా, ఎక్స్‌పోర్ట్ రంగాల్లో వారు పనివారివల్ల ఇబ్బందులకు గురవుతారు. ఏదైన వస్తువు కొనుగోలుకు షాపింగ్ చేస్తారు. మీ సంతానం కోసం ధనం బాగా వెచ్చిస్తారు. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. **మకరం** :ఆర్థిక పరిస్థితి అనుకున్నంత సంతృప్తిగా సాగదు. స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. కొబ్బరి పండ్లు, పూలు, చిరువ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. మీ అలవాట్లు బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. రాజకీయాలలోని వారికి సమస్యలు తలెత్తుతాయి . **కుంభం** : చేపట్టిన పనులు సక్రమంగా సాగక విసుగు కలిగిస్తాయిదైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొం టారు. ఉపాధ్యాయిలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. **మీనం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి

# కుజదోష నివారిణి అపర్ణాదేవి

## సంకీర్తన



ఓ మహాత్మా! అపర్ణా వ్రతమును ఏ విధముగా చేయవలెను, అందుకు విశేషమైనటువంటి పర్వదినములు ఏమైనా కలవా? ఈ వ్రతమునందు ఏ దేవతను పూజింపవలయును? ఏ విధముగా పూజ చేయవలయును? ఈ వ్రతము చేసిన వచ్చు ఫలమేమి? అని ఋషులు కోరగా సూతమహర్షి ఈ విధముగా చెప్పుచున్నాడు. శ్రీ అపర్ణా వ్రతము చేయు మానవులు ముందుగా విఘ్నేశ్వర పూజను ఆచరించి, మండపమును ఏర్పరిచి, కలశయందు వరుణదేవుని పూజించి, ప్రతిమా రూపిణిగా అపర్ణా దేవిని పూజింపవలెను. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు వైదికముగాను, శూద్రులు పురాణోక్తముగాను, ఈ కల్పములో చెప్పబడిన విధముగా పూజించి ప్రత్యేకముగా క్షీరా న్నము నివేదన గావించి, పూజ పూర్తిచేసి శ్రీ అపర్ణా వృత్తాంతము, కుజ జన్మ వృత్తాంతమును పఠింపవలెను. ఈ ప్రకారము చైత్ర మాసములో కాని, శ్రావణ, ఆశ్వీయుజ, కార్తీక, మాఘ మాసము లందు గాని, ఈ వ్రతమును ఆచరించ వలెను. ముఖ్యముగా ఈ వ్రతమును ఆచరించు భక్తులు ఏ మాసముల యందైనను మంగళ, శుక్రవారముల యందు శ్రీ అపర్ణాదేవిని పూజించుట విశేషము. కుజదోషము ఉన్న వివా హము కాని వారు, సంతా నము లేనివారు మంగళ వారము పూజించుట విశేషము. మరియు ఋణ, శత్రుబాధల నుండి విముక్తి కొఱకు మంగళ వారము పూజింపవలెను.

**మంగళ లేక శుక్రవారం:** అపర్ణా అమ్మవారి ఆలయం ఆంధ్ర ప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తి అను గ్రామములో కలదు. ఈ గ్రామం అన్నవరం పుణ్యక్షేత్రానికి 20 కి.మీ దూరంలో, సామర్లకోటకు 25 కి.మీ దూరంలో, కాకినాడకు 30 కి.మీ దూరంలో కలదు. శ్రీ అపర్ణాదేవిని శుక్రవారము పూజించినచో విద్యార్థు లకు విద్యాలాభము, వ్యాపారులకు ధనలాభము, స్త్రీలకు సౌభాగ్య సంపదలను, పురుషులకు సకల కార్యసిద్ధిని చేకూర్చును. ఈ వ్రతమును ఏడు మంగళవారములు గాని, ఏడు శుక్రవారములు గాని పూర్తిచేసి ఏడుగురు ముత్తైదువులకు వస్త్ర, దక్షిణ తాంబూలాదులు, శ్రీ అపర్ణా వ్రతకల్ప పుస్తకముతో వాయనమిచ్చి వారిచే ఆశీర్వచనము పొందవలెను. ముఖ్యముగా ఈ వ్రతము ఆచరించువారు ప్రారంభమునందు గాని, మధ్యలో గాని, చివరి వారము నందు గాని, తాళ్లపురం(తాటిపర్తి)లో వేం చేసియున్న అపర్ణాదేవిని సందర్శించి, పూజించు కొనవలెను. ఈ ప్రకారము శ్రద్ధ, భక్తి విశ్వాసములతో ఎవరు ఈ వ్రతమును ఆచరిస్తారో వారికి అపర్ణాదేవి అనుగ్రహముచేత సకల కార్యములు సిద్ధించు యే గాక, బ్రతికి యున్నంత కాలము ధనము, పుత్రపౌత్రికలు కలిగి సమస్తమైన ఐశ్వర్యములను అనుభవించి అంత్యమున దేవి సాన్నిధ్యము పొందుదురు. కలియుగమున వాంఛసిద్ధి కలిగించుటకు, కుజదోష నివృత్తికి ఇంతకంటే సులభమైన వ్రతము మరొకటి లేదని సూతుడు శౌనకాది మహర్షులకు చెప్పెను. శ్రీ అపర్ణాదేవి అమ్మవారి వ్రతమును

ఈ క్రింది కారణాల కోసం ఆలయములో కాని, ఇంటి వద్ద కాని చేసుకొన వచ్చును.

1. కుటుంబ సౌఖ్యము కొరకు (శుక్రవారం ఉ.10.30 గం. నుండి 12.00 గం. రాహుకాలమందు) 2. కుజగ్రహదోష నివృత్తికి, వివాహాలు కుదురుటకు (మంగళవారములయందు) 3. రాహు, కేతు గ్రహదోష నివృత్తికి (శుక్రవారం ఉ.10.30 గం. నుండి 12.00 గం. రాహుకాలమందు లేదా మంగళ వారములయందు) 4. ఋణ బాధలు తొలగుటకు (మంగళవారములయందు) 5. ఉద్యోగం పొందుటకు, పదోన్నతులు, బదిలీలకు (అష్టమితో కూడిన మంగళవారమందు లేదా మంగళవారముల యందు) 6. దాంపత్య సమస్యల నివృత్తికి, సంతానం కొరకు (శుక్రవారములయందు) 7. వ్యాపార వాణిజ్య విషయాలలో చిక్కులు తొలగి ఐశ్వర్యాభివృద్ధికి (శుక్రవారములయందు) 8. ఏ రంగం నందైనను విజయం సాధించడానికి (మంగళవారములయందు) 9. జ్ఞానసముపార్జనకు, తద్వారా మోక్షసాధనకు (శుక్రవారములయందు) చేసుకొనగలరు.

అష్టమి, చతుర్ధశితో కూడిన మంగళ, శుక్రవారములయందు చేసుకున్నచో విశేష ఫల ప్రదము. మీ మీ సౌలభ్యములను బట్టి అమ్మ వారి దివ్యక్షేత్రము నందు ఈ పూజను జరిపించు కొనవచ్చును.

# 8వతేదీని బ్లాక్ డేగా పాటించాలి

ఒంగోలు : మోదీ నోట్లు రద్దు చేసిన నవంబరు ఎనిమిదో తేదీని ప్రతి పౌరుడు బ్లాక్ డేగా పాటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు కోరారు. స్థానిక సీపీఐ, సీపీఎం నాయకులు ఉమ్మడి సమావేశం శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ నల్లధనం పట్టుకుంటాం, అవినీతిని అంతం చేస్తామంటూ గత ఏడాది రూ. 500, రూ.వెయ్యి నోట్లను రద్దు చేశారన్నారు. నకిలీ కరెన్సీని దెబ్బతీయడమే లక్ష్యంగా పెద్దనోట్లు రద్దు చేస్తున్నామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు.

ప్రకటించిన ఉద్దేశం- అమలు లక్ష్యం నెరవేరకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. నోట్ల రద్దు వల్ల ఏర్పడిన పరిస్థితుల నష్టాన్ని ప్రజలు చవిచూస్తున్నారని అన్నారు.

వ్యవసాయం దెబ్బతిందని, చిన్న పరిశ్రమలు మూతపడ్డాయని, ఉత్పత్తి రంగం కుదేలైందని అన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె.అరుణ, నగర కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశ్‌రావు, బి.చంద్రశేఖర్, సీపీఎం నగర కార్యదర్శి జి.వి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధం విలసిల్లిన నేల ఇది...

దొనకొండ : అశోకుడు నిర్మించిన 84 వేల ప్రాచీనమైన బౌద్ధస్తూపాల్లో చందవరం స్తూపం ఒకటని నాగార్జున యూనివర్సిటీ ఆచార్యులు చల్లపల్లి స్వరూపరాణి తెలిపారు. దొనకొండ మండలంలోని చందవరం గ్రామంలోని స్తూపం వద్ద బౌద్ధమేళా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వరూపరాణి మాట్లాడుతూ, ఇక్కడ బుద్ధుని విగ్రహాలు కనిపించవన్నారు. ధర్మచక్రం, బౌద్ధవృక్షాలు కనిపిస్తాయని, బౌద్ధమత వ్యాప్తి కోసం ఇక్కడ అనేకమంది కృషి చేశారని తెలిపారు. పంచశీల సిద్ధాంతాలు పాటిస్తే, సమాజం ఎటువంటి భేదభావాలు లేకుండా సాగుతుందన్నారు. సభాధ్యక్షత వహించిన చారిత్రక పరిశోధకుడు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ, చందవరంలోని బౌద్ధ స్తూపం భారతదేశంలోనే అతి ప్రాచీనమైనదని తెలిపారు. క్రీ.పూ రెండో శతాబ్దంలో అశోకుడు దీన్ని నిర్మించాడని తెలిపారు. ఈ ప్రాంతానికి క్రీ.పూ. ఆరో శతాబ్దంలో గౌతమ బుద్ధుడు వచ్చినట్లు చైనా యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ రచనల ద్వారా తెలుస్తుందన్నారు.

అశోకుని కుమార్తె సంఘమిత్ర కూడా ఈ స్తూపం దగ్గరకు వచ్చి బౌద్ధ సన్యాసులతో కొంత కాలం నివసించారని చెప్పారు. ఆమె ఇక్కడి నుంచే శ్రీలంక వెళ్లి అక్కడ మహిళలకు బౌద్ధదీక్షను ఇచ్చినట్లు తెలిపారు.

ఉత్తర, దక్షిణ భారతదేశాలకు కేంద్ర బిందువైన బౌద్ధస్తూపాన్ని మనం కాపాడుకుని చరిత్రను భావిపౌరులకు అందించాలన్నారు. ప్రభుత్వం ఈ స్తూపాన్ని కూడా బౌద్ధకారిడార్‌లో చేర్చాలన్నారు.

ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో బౌద్ధమతంపై పీహెచ్‌డీ చేస్తున్న బర్మా విద్యార్థుఖలు విసుత, సోమచార, అంపాన్‌చతన్, పన్నాసక, సర్ధామరసలు స్తూపం వద్ద ప్రదక్షిణలు, ప్రార్థనలు చేశారు. పలువురు బౌద్ధమతస్తులు, విద్యార్థులు తరలి వచ్చారు. వచ్చిన వారికి బౌద్ధమత కార్యవర్గ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# విజయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

భువనగిరి : క్రీడాకారులు గెలుపును స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని విజయాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరాట్రోఫీ-2017 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏటా ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో క్రీడల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత యువకులు, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభ ఉన్నప్పటికీ వారిని ప్రోత్సహించే వారు కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడలను సాధనలో పెట్టి లబ్ధి పొందాలన్నారు. క్రీడా పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 16 కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. తుది పోటీలో ప్రభుత్వ ఐటీఐ జట్టు విన్నర్‌గా నిలిచింది. గీతాంజలి జూనియర్ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.

మ్యాన్ ఆఫ్‌ద సిరీస్‌గా చిన్న, మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్‌గా మధులేష్ నిలిచారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు ఆయన జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు బర్రె జహంగీర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల సంతోష్, నాయకుడు పోతంశెట్టి మనోజ్ కుమార్, పార్టీ యువజన సంఘాల నాయకుల ఈరపాక నర్సింహ, బర్రె నరేష్, శాగంటి సురేష్, కౌషిక్, షెబాన్, ఇఫ్తెఖార్, ఆజం, బాలరాజు, సురేష్, అనిల్ పాల్గొన్నారు.

# 50 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు

## ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏర్పాటు: మంత్రి హరీశ్



సిద్దిపేట : ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎస్‌బీఐ, బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో 50 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభిస్తాం. ఇందులో భాగంగానే తొలుత సిద్దిపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతి గది ప్రారంభానికి హాజరైన ఆయన మాట్లాడారు. రూ.20 లక్షలతో వచ్చే నెల రోజుల్లో అన్ని తరగతులు మొదలుపెడతామన్నారు. ఎస్‌బీఐ డీజీఎం శంకర్‌రావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా ముందుంటామని తెలిపారు.

బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి మాట్లాడుతూ 50 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు అందుబాటులోకి వస్తే 19 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఎస్‌బీఐ ఆర్ఎం శ్రీనివాస్, సిద్దిపేట శాఖ చీఫ్ మేనేజర్ వంశీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ రైలు మార్గానికి కృషి

## - నంది ఎల్లయ్య

అయిజ : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి రైలు మార్గం ఏర్పాటుకు కృషిచేస్తానని ఎంపీ నంది ఎల్లయ్య అన్నారు. అయిజలో విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి భూమి పూజ, సింధనూరులో బస్టాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు వేల కోట్ల నిధులు కేటాయించిందని.. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించేలా చూస్తానని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్తు సమస్య తలెత్తకూడదనే కొత్త ఉప కేంద్రాలను మంజూరు చేసిందన్నారు. ప్రజలకు విద్యుత్తు సమస్య అంటే ఏమిటో తెలియకుండా ప్రభుత్వం చూసుకుంటుందని వివరించారు. ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడైనా విద్యుత్తు సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ రాజేశ్వరి, ఎంపీపీ సుందర్‌రాజు, జడ్పీటీసీ చంద్రావతి, గట్టు ఎంపీపీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరిలో గణిత సెమినార్

## ఫోరం రాష్ట్ర నేత శ్యామ్‌సుందరాచారి

బాలసముద్రం : రాబోయే జనవరిలో గణిత సెమినార్ నిర్వహించనున్నట్లు తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందరాచారి పేర్కొన్నారు. హన్మకొండలోని ప్రభుత్వ అభ్యసనోన్నత పాఠశాలలో జరిగిన జిల్లా ముఖ్యనేతల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రామానుజన్ జయంతి సందర్భంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంచాలన్నారు. డిసెంబరు 6న మండల స్థాయి, 12న జిల్లా స్థాయి, 20న రాష్ట్ర స్థాయి పోటీలు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తామన్నారు. 10వ తరగతి విద్యార్థులకు మండలాల వారీగా గణిత స్ఫూర్తి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఫోరం నేతలు కుర్రె సాంబయ్య, ఆనంద్, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, శైలేంద్ర, వెంకటేశ్వర్లు, నరసింహాచారి, అనిల్, కనకయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

# ఎస్సారెస్పీకి నీటిని నిలుపుదల చేయాలి

నర్సాపూర్: సింగూరు నుంచి నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులకు నీటి విడుదల నిలిపివేయాలని మాజీమంత్రి, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి డిమాండ్ చేశారు. తక్షణమే నీటిని నిలుపుదల చేయకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు చెందిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డిలు జిల్లా రైతులకు మేలు చేయాల్సింది పోయి ఉన్న నీటిని ఇతర జిల్లాలకు వదిలి వారికి ప్రయోజనం కలిగించేలా వ్యవహరించడం సరికాదన్నారు. సింగూరులో ప్రస్తుతం 29.9 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఇందులో 15 టీఎంసీల నీటిని ఎస్సారెస్పీకి వదిలితే జిల్లా రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జిల్లా రైతులకు నష్టం కలిగించే చర్యలను అడ్డుకుంటామని స్పష్టంచేశారు. తెరాస ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టునైనా కట్టలేదని, ఉన్న నీటిని ఇతర జిల్లాలకు వదిలి జిల్లాను ఎడారిగా మార్చాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు.

# మంత్రి జిల్లాలో అందుబాటులో లేని డెంగీ వైద్యం

మహబూబ్‌నగర్ : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డా.లక్ష్మారెడ్డి సొంత జిల్లాలో డెంగీకి సంబంధించిన వైద్య సేవలు అందుబాటులో లేవని సీపీఐ నాయకులు ఆరోపించారు. జనరల్ ఆస్పత్రిని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలకిషన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, కొండన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సురేశ్ పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులతో, ఆస్పత్రి అధికారులతో మాట్లాడారు. జిల్లాలో డెంగీ తదితర జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ప్రభుత్వ పెద్దలు, అధికారులు కేవలం సమీక్షలకు మాత్రమే పరిమితం అవుతున్నారని ఆరోపించారు. పారిశుద్ధ్యాన్ని పట్టించుకోవాల్సిన శాఖలు అసలు పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో డెంగీకి పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. జనరల్ ఆస్పత్రిలో ప్లేట్‌లెట్లు వేరు చేసే యంత్రం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వం డెంగీని ఆరోగ్య శ్రీలో చేర్చాలని సూచించారు. అనంతరం ఆర్ఎంవో డా.శ్రీనివాసరాజుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు చాంద్‌బాషా, సంతోష్, రాజు, శేఖర్, భాస్కర్, లక్ష్మీనారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల ఫోన్ కాల్స్‌పై విచారించండి

కర్నూలు : 2019 ఎన్నికల్లో తెదేపా కర్నూలు నియోజకవర్గ అభ్యర్థిగా ఎవరు కావాలో మీరే ఎంపిక చేయండంటూ చరవాణిలో వాయిస్ కాల్స్ రావడంపై తెదేపా నేతలు తీవ్రంగా స్పందించారు. పార్టీ అధిష్ఠానం అనుమతి లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు టీజీ భరత్, ఎస్వీ మోహన్‌రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ వీరిలో ఎవరో ఒకరిని రానున్న ఎన్నికల అభ్యర్థిగా గుర్తించండంటూ బోగస్ కాల్ చేయటం సరైంది కాదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన నగర ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డితో కలసి ఎస్పీ గోపీనాథ్ జెట్టికి ఫిర్యాదు చేశారు. పార్టీ ప్రమేయం లేకుండా కొందరు అపరిచిత వ్యక్తులు తమ నేతలను అప్రతిష్ట పాలుచేసేలా, పార్టీని దెబ్బతీసేలా చరవాణిల ద్వారా తప్పుడు సంకేతాలు ఇవ్వటం సబబు కాదన్నారు. దీనిని విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

పెంచలకోన : రాపూరు మండలం పెంచలకోన పుణ్యక్షేత్రంలో ఆలయ పాలకవర్గ ఛైర్మన్ తానంకి నానాజీ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకల్ని నిర్వహించారు. ఏకోత్తర సహస్ర కలశాభిషేకం, సహస్ర దీపాలంకార సేవ, రాత్రి తిరుచ్చి ఉత్సవం తదితర వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు.

అనంతరం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మితోపాటు ఆంజనేయ స్వామి, గొల్ల బోయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్త వేణుంబాక జ్యోతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థుల 2కె పరుగు

బోథ్ : గిరిజన గురుకుల పాఠశాలల, కళాశాలల రాష్ట్రస్థాయి క్రీడల సందర్భంగా స్థానిక గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు 2కె రన్‌ను నిర్వహించారు. మండల కేంద్రం నుంచి సాయిబాబా ఆలఉుం వరకు విద్యార్థులు 2 కిలోమీటర్ల పరుగులో పాల్గొన్నారు.

పాఠశాల ప్రిన్సిపల్ కె.భద్రయ్య మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు ఉట్నూర్‌లోని లాల్‌టేకిడి మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడల సందర్భంగా 2 కి.మీ. పరుగును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష దీపోత్సవం

హన్మకొండ : హన్మకొండలోని చారిత్రక రుద్రేశ్వర వేయిస్తంభాల దేవాలయంలో కార్తీక మాసోత్సవాలలో భాగంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో వైభవంగా లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు మణికంఠశర్మ, ప్రణవ్, సందీప్‌లు మహామూలగణపతికి, రుద్రేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రా భిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు ప్రత్యేక వేదికపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఇతర అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక పౌర్ణమి లక్షవత్తులు, లక్ష దీపోత్సవాలను ప్రారంభించారు. ఉదయం నాలుగు గంటల నుంచి భక్తులు ఆలయానికి వచ్చారు. మహిళలు తండోప తండాలుగా తరలివచ్చి రకరకాల ఆకృతిలతో ముగ్గులు వేశారు. అనంతరం వాటిలో దీపాలను వెలిగించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వద్దిరాజు వెంకటేశ్వర్లు, మాడిశెట్టి సాంబయ్య, ఉమ్మడి జిల్లా పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డీఎస్ జగన్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, హన్మకొండ సీఐ సంపత్‌రావు, న్యాయవాది నాగేశ్వర్‌రావు, జిల్లాలోని ఐటీ అధికారులు, పాల్గొన్నారు. సాయంత్రం వివిధ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తాడూరి రేణుకా శిష్య బృందం చేసిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ములుగు రోడ్డు నుంచి హన్మకొండకు వెళ్లే దారి మూసుకుపోయింది.

వాహనాల రాకపోకలకు గంటల సమయం పట్టింది. ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను నియంత్రించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేందర్‌రావు, ఉత్సవ సేవా సమితి సభ్యులు శంకర్‌నారాయణ, కృష్ణమాచారి, గండ్రాతి రాజులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాత్రి 10 గంటల వరకూ భక్తుల రద్దీ కొనసాగింది.

# సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టత

## కాంగ్రెస్‌లో సమర్థులు లేరు

### రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల : రాష్ట్రసాధన కోసం ఎలా పోరాడారో.. రాష్ట్ర అభివృద్ధిపైనా స్పష్టతతో సీఎం కేసీఆర్ ముందుచూపుతో వ్యవహరిస్తున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. బాదేపల్లి నగర పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఆయన బహిరంగ సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో 30 మంది సీఎం అభ్యర్థులు ఉన్నారని, ఉత్తమ్ కుమార్‌లాంటి ఉత్తవాళ్లు ఉన్నారని వారు గట్టివారు సమర్థులు కారని ఎద్దేవా చేసిన మంత్రి ఇటీవల ఇంకో ఆయనను పార్టీలోకి తీసుకొన్నారని పరోక్షంగా రేవంత్‌రెడ్డి గుర్తించి ప్రస్తావించారు. కాంగ్రెస్ వాళ్లకు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని 6 నెలల్లో అమ్మేస్తారని ఆరోపించారు. కేసీఆర్ కిట్‌ను అభినందించాల్సింది పోయి శాసనసభలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చిన్నచిన్న లోపాలను ఎత్తిచూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాదేపల్లిలో ఇటీవల అంబేడ్కర్ కళాభవన్ కోసం నగర పంచాయతీ భవనాల కూల్చివేత సందర్భంగా కొందరు నాయకులు అవగాహన లేకుండా మాట్లాడారని పరోక్షంగా మల్లురవిని దుయ్యబట్టారు. తాను జడ్చర్లలోని ఆసుపత్రిలో పుట్టానని ఇక్కడే పెరిగానని అన్నారు. తన గ్రామం కేవలం 10 కి.మీ.ల దూరమే అని వివరించారు.

ఇక్కడి ప్రజల కోసం పని చేయాలనుకునే ప్రతిపక్ష నాయకులకు అద్దె ఇల్లయినా ఉండాలి కదా అని ప్రశ్నించారు. తెరాస జిల్లా అధ్యక్షుడు బి.శివకుమార్ మాట్లాడు తూ మంత్రి లక్ష్మారెడ్డి స్థానికుడు కావడంతో అన్నివిధాలా అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ శ్రీశైలంయాదవ్, రవిశంకర్, మురళి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల్లో చైతన్యం రాకపోతే అభివృద్ధి అసాధ్యం


## జైళ్లశాఖ డీజీ వీకే సింగ్

రఘునాథపల్లి : నోట్లు తీసుకొని ఓట్లేస్తే .. ప్రజా ప్రతినిధులను ప్రశ్నించే అధికారాన్ని కోల్పోతారని, ప్రజల్లో చైతన్యం రాకపోతే అభివృద్ధి అసాధ్యమని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ, సిటిజన్స్ ఫోరం వ్యవస్థాపకుడు వీకే సింగ్ అన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లిలో నిర్వహించిన సిటిజన్స్ ఫోరం సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు రాజకీయ నాయకులను దొంగల్లా చూస్తున్నారు గాని ఎన్నికల సమయంలో వారిచ్చిన డబ్బులు, మద్యం ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. నీతిమంతమైన, మానవతా విలువలు గలిగిన నాయకులు ఎన్నికైతే అవినీతికి చోటు ఉండదన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోవటంవల్లే అభివృద్ధి ఫలాలు అందక పేదరికంలో మగ్గుతున్నారన్నారు. ఒక పేద వ్యక్తి ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేసి గెలవాలంటే రూ.10 కోట్లకు పైగానే ఖర్చవుతుంటే .. వారికి రాజ్యాధికారం ఎక్కడినుంచి వస్తుందన్నారు. ప్రజలు చైతన్యవంతులై ప్రలోభాలకు లొంగకుండా నీతివంతులకు పాలనాధికారం కట్టబెట్టాలన్నారు. కుల, మత, భాష, ప్రాంతీయ, రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలు ఏకతాటిమీదికి వస్తే వాస్తవమైన ప్రజాస్వామ్యం ఏర్పడి సమాన జీవనం పొందవచ్చన్నారు. సిటిజన్స్ ఫోరం ఆ దిశగా ప్రజలను చైతన్యవంతం చేస్తోందన్నారు.

అవినీతి, పేదరికం లేని సమాజం కోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలు సిటిజన్స్ ఫోరంలో భాగస్వాములు కావాలని వీకే సింగ్ పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో వరంగల్ సెంట్రల్ జైల్ డిప్యూటీ జైలర్ శ్రీధర్‌రెడ్డి, జనగామ సబ్ జైలర్ ఉపేందర్, సిటిజన్స్ ఫోరం జిల్లా ప్రతినిధులు పూజిత, వేణుగోపాల్, ప్రముఖ వైద్యుడు రాజమౌళి, లక్ష్మీనారా యణ నాయక్, సిటిజన్స్ ఫోరం మండల ప్రతినిధులు మర్కాల యాదిరెడ్డి, గండ్ర శ్రీకాంత్, కందుల అనిల్, దుబ్బాక రమేశ్, రఫీ, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి






చాకరిమెట్ల : జిల్లాలో ప్రసిద్ధి చెందిన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామం చాకరిమెట్లలో వెలిసిన సహకార ఆంజనేయస్వామి ఆలయం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తజనంతో కిక్కిరిసింది. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి, తులసి చెట్ల వద్ద మహిళలు పెద్దఎత్తున దీపారాధన చేపట్టారు. స్వామికి అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. భక్తుల రద్దీతో వరుసలో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. విశాలమైన సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో వ్రతపూజలు చేపట్టారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుటుంబసభ్యులతో ఆలయాన్ని సందర్శించారు. వ్యవస్థాపక ఛైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధానపూజారి దేవదత్త శర్మ, పవన్‌కుమార్ శర్మ, దేవీప్రసాద్ శర్మ, ప్రభురాజ శర్మ ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి. ఈవో సార శ్రీనివాస్ సౌకర్యా లను పర్యవేక్షించారు. జూనియర్ సహాయకులు శ్రీనివాసాచారి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని రుస్తుంపేట ఆత్మానందాశ్రమంలో లక్ష దీపోత్సవం శ్రీపూజ్యపాద రాజయోగి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి ఆరాధించారు. తొగుట-రాంపూర్ ఆశ్రమ పీఠాధిపతి మాధవానందస్వామి సరస్వతి ఆశ్రమాన్ని సందర్శించారు. మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి సైతం పాల్గొన్నారు.

# చిత్రభాను

## వరుసగా దూసుకొస్తున్న యంగ్‌హీరో

### అసలు హీరోగా పనికి రాడన్నారట




తెలుగుతో పాటు బాలీవుడ్ లోనూ సత్తా చాటిన యంగ్ హీరో సుధీర్ బాబు.. ఎస్.ఎం.ఎస్ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు. ఆ తరువాత ప్రేమకథ చిత్రం సినిమా సూపర్ హిట్ తో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు. సరికొత్త పాత్రలతో కెరీర్‌లో దూసుకుపోతున్న సుధీర్ బాబు బాలీవుడ్ లో కూడా ఇప్పుడిప్పుడే తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకునే పనిలో పడ్డాడు. ఇటీవల శమంతకమణిలో నలుగురు హీరోల్లో ఒకరిగా కనిపించిన సుధీర్ బాబు.. మరో మల్టీ స్టారర్ సినిమా వీర భోగవసంత రాయలు లో నటిస్తున్నాడు. సుధీర్ బాబు ఏకంగా ఐదు ప్రాజెక్టుల వివరాలని ప్రకటించి అందరికి షాకిచ్చాడు. ఇటీవల శమంతకమణి అనే మల్టీస్టారర్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సుధీర్ బాబు ఇప్పటి వరకు 7 సినిమాలు చేశాడు. తన ఎనిమిదో చిత్రాన్ని నూతన దర్శకుడు ఇంద్రసేనతో కలిసి చేయనున్నాడట. ఈ చిత్రం కొత్త తరహాలో ఉంటుందని టాక్. సుధీర్ బాబు తాజాగా టాలీవుడ్ ఆశ్చర్యపోయే ప్రకటన చేశాడు. కార్తీక పౌర?మిని పురస్కరించుకుని ఐదు కొత్త సినిమా ప్రాజెక్టులు చేపట్టానని తెలిపాడు. తన 8వ చిత్రాన్ని నూతన దర్శకుడు ఇంద్రసేన తెరకెక్కించనుండగా, 9వ సినిమాకు రాజశేఖర్ దర్శకత్వం వహించనున్నారు. దీనికి నిర్మాత సుధీరే కావడం విశేషం. ఇది తండ్రి సెంటిమెంట్ తో నిండిన ప్రేమ కథ అని సుధీర్ తెలిపాడు. ఇక 10 సినిమాను 'జెంటిల్‌మెన్' హిట్ కాంబినేషన్ దర్శకుడు ఇంద్రగంటి మోహనక ృష?, శివలెంక క ృష?ప్రసాద్ లతో చేయనున్నాడు. ఇందులో హైదరాబాదీ అయిన బాలీవుడ్ నటి అదితీరావ్ హైదరి నటించనుంది. ఇది అనూహ్యమైన కథాంశమని, ఆద్యంతం వినోదాత్మకంగా నడిచే ఒక కొత్తతరం ప్రేమకథా చిత్రమని ఇంద్రగంటి తెలిపారు.

దీనిని శ్రీదేవీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. దీని షూటింగ్ డిసెంబరు రెండోవారంలో ప్రారంభం కానుండగా, ఏప్రిల్ లో విడుదల అవుతుంది. ఇక తన 11వ చిత్రం గురించి పెద్దగా వెల్లడించని సుధీర్ బాబు.. దాని గురించి అందరికీ తెలుసని, దాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నాడు.

## భర్తకు కిమ్ శర్మ గుడ్‌బై..



టాలీవుడ్‌తోపాటు పలు బాలీవుడ్ చిత్రాల్లో అందాల తారగా గుర్తింపు పొందిన కిమ్ శర్మ తన భర్త అలీ పుంజాని నుంచి అధికారికంగా విడాకులు తీసుకొన్నట్టు బాలీవుడ్ పత్రిక కథనంలో పేర్కొన్నది. గతకొద్దికాలంగా ఎన్నారై వ్యాపారవేత్త అలీ పుంజానికి దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. తన భర్తతో విడిపోయిన తర్వాత కిమ్ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయినట్టు పలు పత్రికలు వెల్లడించినట్టు తెలిసిందే. కెన్యా జాతీయుడైన అలీ పుంజానీతో విభేదాలు తలెత్తడంతో గత కొద్దికాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. అలీ పుంజానీ మరో యువతితో సహజీవనం చేస్తున్నారనే ఆరోపణలు వారి దాంపత్య జీవితంలో కలతలకు దారి తీసినట్టు చెప్పుకొంటారు. కెన్యా నుంచి చేతిలో నయాపైసా లేకుండా ముంబైకి చేరుకొన్న తర్వాత ఆమె అనేక ఇబ్బందుల్లో కూరుకుపోయినట్టు వార్తలు వచ్చాయి. ముంబైలో అర్జున్ ఖన్నా అనే ఫ్యాషన్ డిజైనర్‌తో కిమ్ శర్మ అఫైర్ కొనసాగిస్తున్నట్టు గాసిప్స్ వచ్చాయి. ప్రస్తుతం సొంతంగా బిజినెస్ పెట్టే ఆలోచనల్లో ఉన్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం బ్రాండ్ స్ట్రాటెజిస్ట్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలిసింది. మూడు నెలల క్రితం దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌కు కోర్టు సానుకూలంగా స్పందించినట్టు తెలిసింది. అంతేకాకుండా కిమ్ శర్మకు కోర్టు విడాకులు మంజూరు చేసినట్టు సమాచారం. అయితే తన విడాకుల విషయాన్ని కిమ్ శర్మ అధికారికంగా వెల్లడించకపోవడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతున్నది.

అలీ పుంజానీతో విడిపోయిన తర్వాత చాలా కష్టాలు అనుభవించిన కిమ్ శర్మ ప్రస్తుతం తన బాయ్‌ఫ్రెండ్‌తో తన జీవితాన్ని ఆనందంగా గడుపుతున్నట్టు ఓ పత్రిక కథనాన్ని వెల్లడించింది. క ృష?వంశీ దర్శకత్వం వహించిన ఖడ్గం, మగధీర, అంజనేయులు తదితర చిత్రాల్లో నటించింది.

## వారి ముందు కెమెడియన్‌లా కనిపించా



'సప్తగిరి ఎక్స్ ప్రెస్' తర్వాత కమెడియన్ సప్తగిరి కథానాయకుడిగా సాయి సెల్యులాయిడ్ సినిమాటిక్ క్రియేషన్స్ ప్రై లిమిటెడ్ బేనర్లో డా. రవికిరణ్ నిర్మాతగా రూపొందిన మరో చిత్రం 'సప్తగిరి ఎల్.ఎల్.బి'. హిందీలో సూపర్‌డూపర్ హిట్ అయిన 'జాలీ ఎల్.ఎల్.బి' చిత్రానికి ఇది రీమేక్. ఈ చిత్రం టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం కార్తీక పౌర?మి సందర్భంగా శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సప్తగిరి మాట్లాడుతూ... 'జాలీ ఎల్.ఎల్.బి' రైట్స్ ఎక్కడో కొండమీద ఉన్నా నా కోసం నిర్మాత రవి కిరణ్ గారు కొన్నారు, నాపై నమ్మకంతో రెండో సినిమా కూడా నాతోనే చేస్తున్నందుకు థాంక్స్' అన్నారు. ఈ సినిమాలో సాయి కుమార్ గారు హిందీలో బోమన్ ఇరానీ చేసిన క్యారెక్టర్ చేశారు. లాస్ట్ 45 నిమిషాలు తలతిప్పుకోకుండా థ్రిల్లింగ్ గా ఉంటుంది. సినిమా రీరికార్డింగ్ చూసిన తర్వాత నాకో విషయం అర్థమయింది. ఈ సినిమాలో నేనే హీరో అయినా.... సాయి కుమార్ గారు, ఎంపీ శివ ప్రసాద్ గారు హీరోలుగా నటించిన సినిమాలో సప్తగిరి ఓ కమెడియన్ గా చేసినట్లు అనిపించింది. అంత గొప్పగా వారు యాక్ట్ చేశారు.

## ద్యావుడా..! ఏంటా డ్రెస్సూ?


### 40లో... 20లా...



ఏంటా డ్రెస్సూ? 40 దాటినా పిచ్చెక్కించేసింది గా ? పూజా కుమార్ హీరోయిన్ గానే ఇండస్ట్రీకి వచ్చినా పెద్ద గుర్తింపు ఉన్న పాత్రలనీ, బయట జనం లో తనకంటూ కొందరు ఫ్యాన్స్ నీ మాత్రం సంపాదించుకోలేక పోయిందీ ముదురు భామ. హాలీవుడ్ సినిమాల్లో కూడా నటించిన పూజా కుమార్ మనదగ్గర మాత్రం కమల్ హాసన్ తీసిన విశ్వరూపం లో పాత్ర తో కాస్త పాపులర్ అయ్యింది. పూజాకుమార్ కుటుంబం చాలా సంవత్సరాలు క్రితం అమెరికాకు వలస వెళ్ళారు. అమెరికాలో నటనలో శిక్షణ తీసుకుని నటిగా, నిర్మాతగా, టెలివిజన్ వ్యాఖ్యాతగా గుర్తింపు సంపాదించుకుంది. భరతనాట్యం, కూచిపూడి, కథక్‌లలో కూడా ప్రావీణ్యం బాగానే ఉంది. న్యూక్లియర్ సైన్స్ చదువుకున్న గ ృహిణి పాత్రలో యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్‌తో విశ్వరూపంలో నటించి మెప్పించింది హీరోయిన్ పూజా కుమార్. పూజా నటనకు ముగ్ధుడైన కమల్ వెంటనే తను నటిస్తూ నిర్మించిన ఉత్తమవిలన్‌లో సినిమా హీరోయిన్ పాత్రను ఆఫర్ చేశారు. ఆ పాత్రలో కూడా కమల్ కు ధీటుగా నటించి మంచి మార్కులే కొట్టేసింది. ఇప్పుడీ భామ వయసు 40 దాటింది. రాజశేఖర్ లేటెస్ట్ రిలీజ్ పీఎస్వీ గరుడవేగ చిత్రంలో.. హీరో భార్య పాత్రలో నటించి మెప్పించింది. ఏజ్ కాస్త ఎక్కువ కావడంతో.. ఈమెకు వచ్చే రోల్స్ కూడా ఎక్కువగా భార్య పాత్రలే. వాటిలోనే నావెల్టీ అంటూ ఏదో ఒకటి చేసేస్తూ.. కెరీర్ ని బాగానే లాక్కొచ్చేస్తోంది. అటు హాలీవుడ్ నుంచి మొదలుపెట్టి.. ఇటు కోలీవుడ్.. బాలీవుడ్ లను కూడా బాగానే కవర్ చేసేస్తోంది. అసలీ ఏజ్ లో హీరోయిన్ పాత్రలు రావడమే ఓ విచిత్రం. అలాంటిది ఏజ్ ను పక్కన పెట్టి ఎక్స్ పోజింగ్ కూడా చేసేయడం అంటే చిన్న విషయమేమీ కాదు. ప్రస్తుతం పీఎస్వీ గరుడవేగ సినిమా కోసం తెగ ప్రమోషన్స్ చేస్తున్న పూజా కుమార్.. ఇలా కనిపించేసింది.




# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...



**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.




**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.




# పెప్టిక్ అల్సర్




మనిషి జీవిత కాలంలో పెప్టిక్ అల్సర్లు సుమారు 11.28 శాతం ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం మనదేశంలో ఈ అల్సర్ల వల్ల కలిగే దుష్పరిణామాల వలన 1.2 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. మన శరీరంలో ఏ భాగంలోనైనా దీరెకాలికంగా మానకుండా ఉండే పుండు లేదా వ్రణమును అల్సర్ అని అంటారు. జీరా?శయంలో గాని, ఆంత్రమూలం (జీరా?శయాన్ని ఆనుకుని ఉండే చిన్నపేగు)లో గాని ఏర్పడే పుండ్లను వైద్యపరిభాషలో పెప్టిక్ అల్సర్ అంటారు. సాధారణంగా జీరా?శయంలో ఏర్పడే పుండ్లను గ్యాస్ట్రిక్ అల్సర్ అని ఆంత్రమూలంలో ఏర్పడే పుండ్లను డుయోడినల్ అల్సర్ అని అంటారు.

హెలికోబాక్టర్ పైలోరి అనే సూక్ష్మక్రిములు 80 శాతం పెప్టిక్ అల్సర్లకు కారణమవుతాయి. జీరా?శయంలో అవసరానికన్నా ఎక్కువ ఆమ్లాలు ఉత్పన్నమైనప్పుడు లేదా అన్నవాహిక లోపలివైపుగా ఉండే పొరలో ఏదైనా ఇతర కారణాల చేత దెబ్బతిన్నప్పుడు ఈ ఆమ్లాలు వీటిపై ప్రభావం చూపడం వల్ల అల్సర్లు ఏర్పడతాయి.

**-శారీరక, మానసిక ఒత్తిడి**

-ఆహారంలో కారం, పులుపు, మసాలాలు అధికంగా వాడడం, అపరిమితంగా మద్యం సేవించడం, పొగతాగడం, దీరెకాలికంగా నొప్పి నివారించే మాత్రలు వాడడం వలన అల్సర్లు ఏర్పడే అవకాశం ఉంది.

-వంశపారంపర్యంగా వచ్చే జన్యువు వల్ల కూడా అల్సర్లు ఏర్పడవచ్చు.

**డుయోడినల్ అల్సర్ లక్షణాలు**

ఇది సాధారణంగా 20 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసువారిలో అందులోనూ స్త్రీల కంటే పురుషుల్లో రెండు రెట్లు అధికంగా వచ్చే అవకాశం ఉంది. కడుపు పై భాగంలో మంటతో కూడిన నొప్పి, అన్నం తిన్న తరువాత ఉపశమనం కలగడం, తిన్న రెండు మూడు గంటల తరువాత నొప్పి అధికమవడం, కడుపుబ్బరం వంటి లక్షణాలు ప్రధానమైనవి. అల్సర్లు తీవ్రతరం అయినవారిలో రక్తస్రావం జరిగి మలంలో రక్తం కనబడుతుంది.

**గ్యాస్ట్రిక్ అల్సర్ లక్షణాలు**

సాధారణంగా గ్యాస్ట్రిక్ అల్సర్లు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు స్త్రీ, పురుషులలో సమానంగా చూడవచ్చు.

మంటతో కూడిన కడుపునొప్పి, అన్నం తిన్న వెంటనే నొప్పి అధికమవడం, తేన్పులు, అన్నం అరగకపోవడం, ఛాతిలో మంట, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, వాంతులవడం, వాంతి అయిన తరువాత నొప్పి నుంచి ఉపశమనం కలగడం వంటివి గ్యాస్ట్రిక్ అల్సర్లలోని సాధారణ లక్షణాలు.

అల్సర్లు తీవ్రతరం అయితే రక్తస్రావం జరిగి కాఫీ డికాషన్ లాగా వాంతులవడం వంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి.

**నిర్ధారణ పరీక్షలు**

రోగి లక్షణాలను బట్టి గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ఎండోస్కోపీ, బేరియం ఎక్స్‌రే, రాపిడ్ బయాప్సీ ద్వారా వ్యాధి నిర్ధారించబడుతుంది.

**హోమియో చికిత్స**

పెప్టిక్ అల్సర్లను జీవనశైలి వ్యాధులుగా చెప్పుకోవచ్చు. ఆహారంలో అధికంగా మసాలాలు, నూనె పదార్థాలు, టీ, కాఫీ, మద్యం సేవించడం, పొగ తాగడం, శారీరక శ్రమ తక్కువగా ఉండే జీవనశైలి, సరైన వ్యాయామం కొరవడడం, తరచు కోపం, ఉద్రేకం రావడం వంటివి వీరిలో ఎక్కువ. హోమియోపతి వైద్యం ద్వారా వ్యాధికి మూల కారణాన్ని గుర్తించి, వ్యక్తి నిర్మాణం, శారీరక, మానసిక లక్షణాలను బట్టి చికిత్స ఇవ్వడం ద్వారా వ్యాధిని సంపూర?ంగా నయం చేయవచ్చు. రక్తస్రావం కావడం వంటి తీవ్రపరిణామాలు కలుగకుండా కాపాడవచ్చు.

జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ వైద్యం ద్వారా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచి వ్యాధిని నయం చేసే సామర్థ్యాన్ని పెంచవచ్చు. ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా సమూలంగా నిర్మూలించవచ్చు.

# బ్లాక్ హెడ్స్ నుంచి రక్షణ



**చ**ర్మంలో జీవక్రియలు సక్రమంగా జరగడానికి వీలుగా సెబాషియస్ గ్రంథి నూనె పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఈ నూనె ఉత్పత్తి ఎక్కువైనప్పుడు దానికి చర్మంలోని మలిన పదార్థాలు కూడా తోడయి బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్‌గా ఏర్పడతాయి. ముఖం మీద చిన్న చిన్న నల్లటి మచ్చలు..ఇవంటే అమ్మాయిలకే కాదు, అబ్బాయిలకు కూడా హాడలే. ఇది ముఖాలను అందవిహీనంగా చేయటమే కాదు..కొన్ని సార్లు మానసికంగా కూడా క్రుంగదీస్తాయి. వీటినే బ్లాక్ హెడ్స్ అంటుంటారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే, ఈ బ్లాక్ హెడ్స్‌ను నివారించడంలో పెద్ద కష్టమైన పనేమి కాదు. బ్లాక్ హెడ్స్ అంటే? మన చర్మం క్రింద సెబాసియస్ గ్లాండ్స్ ఉంటాయి. యుక్త వయస్సులో ఈ గ్లాండ్స్ చురుకుగా పనిచేస్తాయి. సెబమ్ అనే పదార్థాన్ని ఉత్పత్తి చేస్తాయి. దీని వల్ల చర్మంపై ఎర్రగా లేదా నల్లగా ఉండే పింపుల్స్ ఏర్పడతాయి. నల్లగా ఉండే పింపుల్స్‌ను బ్లాక్ హెడ్స్ అంటారు.


**ఇవి మామూలు పింపుల్స్ కన్నా పెద్దగా ఉంటాయి. ముఖంలో బ్లాక్ హెడ్స్ తొలగించేకారణాలేమిటి?**

మన చర్మానికి అవసరమైన పోషక పదార్థాలను అందచేసే క్రమంలో రక్తం నుంచి అదనంగా ఉండే నూనె పదార్థాలు, సెబమ్ మరికొన్ని రసాయన పదార్థాలు వెలువడతాయి. ఇవి చర్మ రంధ్రల నుంచి బయటకు వస్తాయి. బటయ ఉండే దుమ్ము, ధూళి కూడా ఇవి ఏర్పడటంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఇవి ఎక్కువగా ఉండటం వల్ల బ్యాక్టీరియా చేరుతుంది.

# అధిక బరువును... తగ్గించుకునే మార్గాలు

ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఊబకాయంతో అధిక క్యాలరీలతో బాధపడుతున్నారు. మనం రెగ్యులర్ గా తీసుకొనే ఆహారాల ద్వారా మన శరీరానికి ఎన్ని క్యాలరీలను చేరవేస్తున్నాము? ఎన్ని క్యాలరీలు ఖర్చు అవుతున్నాయి అని తెలుసుకుంటే ఆశ్చర్యం కలగక మానదు. మరియు ప్రతి రోజూ మన శరీరానికి చేరే అదనపు క్యాలరీలను వేగంగా ఏవిధంగా బర్న్ చేయాలి అన్న విషయంలో ఆశ్చర్యం కలుగుతుంది. మనం చేసే ప్రతి పనికీ ఎంతో కొంత ఎనర్జీ అవసరం అవుతుంది మరియు కొంత మొత్తంలో మాత్రమే క్యాలరీలు కరుగుతాయి.

బరువు తగ్గించే టాప్ 16 లోక్యాలరీ ఇండియన్ ఫుడ్స్...! మనం ఎక్కువ క్యాలరీలున్న ఫుడ్ తీసుకోవడం వల్ల, ఎక్సెస్ క్యాలరీలను కరిగించుకోవడానికి అదనపు వ్యాయామాలు చేపట్టడం జరుగుతుంది కానీ, లేదంటే శరీరంలో కొవ్వు నిల్వలు ఉండవు. అయితే, దురదృష్టవశాత్తు, మనలో చాలా మంది బిజీ షెడ్యులల్లో వ్యాయామం చేయడానికి కూడా తగినంత సమయం లేదని వ్యాయామం చేయరు. నిద్రాభంగం కలిగించే 10 హైక్యాలరీ ఫుడ్స్ కు చెక్ పెట్టండి మరి అదనపు క్యాలరీలను ఎలా బర్న్ చేయాలి? మీకోసం కొన్ని క్రేజీ పనుల ద్వారా క్యాలరీలను బర్న్ చేసుకోవచ్చు. ఈ క్రింది లిస్ట్ లో తెలిపిన క్రేజీ పనుల వల్ల వ్యాయామం కంటే ఎక్కువ క్యాలరీలను తగ్గించుకోవచ్చు...



**1:** మంచి ఫన్నీ జోక్స్ చెప్పుకొని 5-10నిముషాలు బిగ్గరగా నవ్వడం వల్ల మన శరీరంలో దరిదాపు 40 క్యాలరీలు ఖర్చు అవుతాయి.

**2:** రొమాటింక్ గా ఉండాలి. పాట్నర్‌తో శృంగారంలో పాల్గొనడం అనేది శరారీనికి ఒక మంచి వ్యాయామం వంటిది. పడకగదిలో 30 నిముషాలు పాట్నర్ తో గడపడం వల్ల శరీరంలో 200 క్యాలరీలు కరుగుతాయి.

**3:** 5 ఇష్టపడి పెట్టే ముద్దు వల్ల కనీసం 5 క్యాలరీలు తగ్గుతాయి.

**4:** మీరు ఎప్పుడూ చూయింగ్ గమ్ తినే అలవాటు ఉంటే? మీకో మంచి శుభవార్త...ఒక గంట సేపు చూయింగ్ గమ్ నమలడం వల్ల ఒంట్లో 11 క్యాలరీలను తగ్గించుకోవచ్చు.



**5:** మీ గర్ల్ ఫ్రెండ్ కు ఒక గంట సేపు టెక్ట్స మెసేజులు చేస్తుంటే చాలు 40 క్యాలరీలు తగ్గించుకోవచ్చు.


**6:** మీ ఇంట్లో పెంపుడు జంతువులుంటే వాటిని బయటకు తీసుకెళ్ళడం ద్వారా చాలా సుల భంగా ఒక గంటకు 200 క్యాలరీలను కరిగించు కోవచ్చు.

**7:** మీ పార్ట్నర్ ను 60నిముషాలు హగ్ చేసుకోవడం వల్ల 60 క్యాలరీలు బర్న్ అవుతాయి.

**8:** ఎక్కువ సమయం కూర్చొనే వారికంటే ఎక్కువగా తిరిగాడే వారిలో 25శాతం క్యాలరీలు బర్న్ అవుతాయి.

**9:** మీ పాట్నర్ తో కల్సి 15 నిముషాలు డ్యాన్స్ చేయడం వల్ల 75 కంటె ఎక్కుంగానే క్యాలరీలు బర్న్ అవుతాయి.

**10:** షాపింగ్ వెళ్ళినప్పుడు, రోటరీని 30 గంట పాటు ఇటు అటు తిప్పడం వల్ల సులభంగా వంద క్యాలరీలు బర్న్ అవుతాయి.



# ముట్టుకుంటే కరెంటుషాక్ కొట్టే చేప!



**చే**పలను పట్టుకుంటే కరెంటు షాక్ కొడుతుందని చెబితే బహుశా ఎవరూ నమ్మరేమో కదూ.. అయితే ఇది పచ్చినిజం. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో నివసించే కాట్ ఫిష్ అని పిలువబడే చేప తనను పట్టుకున్న వారికి దాదాపు 300 వోల్టుల కరెంటు రుచిని చక్కగా చూపిస్తుంది. అయితే దీని పరిమా ణం చాలా తక్కువ ఉంటుంది కాబట్టి ఈ శక్తిని చేప శత్రువుల బారినుంచి తప్పించుకోవడానికి లేదా ఆహార సంపాదను ఉపయోగిస్తుంది. అందుకే ఈసారి నీళ్లలో దిగినప్పుడే ఏచేపనంటే ఆ చేపను పట్టుకోవ డానికి ప్రయత్నించకండి కరెంటు కొడుతుంది.

# మలబద్ధకం సమస్యకు అసలైన కారణం ఈ ఆహారాలే...

ప్రస్తుత రోజుల్లో చాలా మంది మలబద్ధక సమస్యతో బాధపడుతున్నారు . మలబద్ధం వల్ల దీర్ఘకాలంలో చాలా సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్ధక సమస్యకు ప్రధాణ కారణం పౌష్టికాహార లోపం, మరియు ఒత్తిడి. ఈ సమస్యను నివారించు కోవడానికి కొన్ని ప్రత్యేకమైన ఆహారాలున్నాయి. వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం మంచిది. మలబద్ధకం దీర్ఘకాలిక సమస్యగా మారినప్పుడు, డాక్టర్ ను సంప్రదించడం చాలా మంచిది మరియు డాక్టర్ ను కలవడం వల్ల డైజెస్టివ్ సమస్యను డయోగ్నైస్డ్ సమస్యను నివారించుకోవచ్చు. మలబద్ధకం సమస్య ను నేచురల్ గా తగ్గించుకోవడానికి మనం రెగ్యులర్ గా తీసుకొనే ఆహారాల్లో ఫైబర్ ఎక్కువ ఉన్న (పండ్లు మరియు కూరలను) చేర్చుకోవాలి. ఇవి మలబద్ధక సమస్యను నివారించంచడంలో గ్రేట్ గా సహాయపడు తాయి . ఇవి బౌల్ మీద ఒత్తిడి పెంచి తిన్న ఆహారం స్మూత్ గా జీర్ణం అయ్యేందుకు మరియు విసర్జనకు సహాయపడుతాయి . ఎక్కువగా ద్రవాలున్న ఆహారాలు మరియు పానీయాలు తీసుకోవడం వల్ల బౌల్ మూమెంట్ కు సహాయపడుతాయి. బౌల్ మూమెంట్ ప్రాసెస్ లో మన శరీరంలోని వివిధ రకాల టాక్సిన్స్ మరియు వేస్ట్ ప్రొడక్ట్స్ తొలగింపబడుతుంది. అందు వల్ల అలా వేస్ట్ ప్రొడక్ట్స్ మన శరీరం నుండి ప్రతి రోజూ బయటకు విసర్జించకుండా నిలుపుదల జరిగినప్పుడు ఆరోగ్యపరంగా వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్ధకంను నివారించే నేచురల్ అండ్ హెల్తీ ఫుడ్స్ మలబద్ధ సమస్య నివారించుకోవడానికి కొంత మంది తక్షణ ఉపశమనం పొందడానికి కొన్ని మందులను వాడుతుంటారు, అవి విరేచనాలకు దారితీస్తాయి. మలబ్ధక సమస్యను ప్రస్తుతానికి నివారించినా, వాటికి మీరు వ్యసన పరులుగా మారుతారు . కాబట్టి, అలా మందులతో అనారోగ్య సమస్యలకు గురి కాకుండా చాలా సున్నితంగా మలబద్ధక సమస్యను నివారించుకోవడం కోసం మలబద్ధకాని కారణం అయ్యే కొన్ని ఆహారాలను లిస్ట్ ను క్రింది విధంగా సూచించండం జరిగింది. వీటికి దూరంగా ఉన్నట్లైతే మలబద్ధక సమస్యను నివారించుకోవచ్చు.

**బ్రెడ్:** వీట్ అండ్ బార్లీ బ్రెడ్ తో తయారుచేసిన బ్రెడ్. వీటిలో ఫ్రక్టాన్స్ మరియు గ్లూటెన్లు అధికంగా ఉంటాయి. చాలా మందిలో ఈ గ్లూటెన్స్ మరియు ఫ్రక్టాన్స్ జీర్ణం అవ్వకుండా శరీరంలోకి షోషింపకుండా ఉంటాయి. తర్వాత ఇది జీర్ణం కాకకపోతే పొట్టలో బ్యాక్టీరియా ఏర్పడే ప్రమాధం ఉంది. దాంతో పొట్టలలో గ్యాస్, పొట్ట ఉదరంలో నొప్పి, అసౌకర్యం మరియు ఇతర బౌల్ మూమెంట్ లక్షణాలు కలిగి ఉంటాయి.

**రెడ్ మీట్:** రెడ్ మీట్ ఒక్కటీ మలబద్ధకానికి కారణం కావకపోవచ్చు భోజనంతో పాటు రెడ్ మీట్ తీసుకొన్నప్పుడు మీరు వెజిటేబుల్స్ ను తినకుండా ఉండటం వల్ల జీర్ణక్రియకు కష్ట అవుతుంది . కాబట్టి రెడ్ మీట్ తీసుకొన్న మంచి ఆహారం తీసుకోవడం మంచిది. మాంసాహారం తీసుకొన్న సలాడ్స్ మరియు బేక్ చేసిన బంగాళదుంపలు తీసుకోవడం మర్చి పోకండి.

కుక్కీస్ వీటిని రీఫైడ్ ఫ్లోర్ తో తయారుచేస్తారు ఇవి మలబద్ధకానికి కారణం అవుతాయి. ఈ ఆహారాలు గౌట్ ఆరోగ్యానికి అంత మంచివి కావు. కాబట్టి ఇలాంటి ఆహారాలను అకేషనల్‌గా తీసుకోవాలి. రెగ్యులర్ గా తీసుకోకూడదు.

**పండని పచ్చి అరటిపండ్లు:** పండని పచ్చి అరటిపండ్లు తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది. బాగా పండిన అరటిపండ్లలో న్యూట్రీషి యన్స్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మలబద్ధక నివారణకు బాగా పండిన అరటిపండ్లను తీసుకోవాలి.

**చిప్స్** : బంగాళదుంప చిప్స్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు మీ పొట్టను చాలా త్వరగా ఫిల్ చేస్తుంది. అందువల్ల మీరు రెగ్యులర్ గా తీసుకొనే నార్మల్ మీల్స్ (పండ్లు మరియు కూరగాయల) ను తినకుండా మానేస్తుంటారు. పొటాటలో చిప్స్ ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది.

**చాక్లెట్:** డార్క్ చాక్లెట్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని అంటారు. కానీ మోతాదుకు మించి తీసుకోవడం వల్ల మలబద్ధకానికి గురిచేస్తుంది. ప్రేగుయొక్క సంకోచవ్యాకోచాలకు అంతరాయం కలిగిస్తుంది. ఎక్కువ చాక్లెట్స్ తినడం వల్ల మలబద్ధకానికి దారితీస్తుంది.

**డైరీ ప్రొడక్ట్స్:** డైరీ ప్రొడక్ట్స్ లో చీజ్ మరియు ఇతర లోఫ్యాట్ డైరీ ప్రొడక్ట్స్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలు జీర్ణక్రియను తగ్గించి మలబద్ధకానికి గురి చేస్తాయి. కాబట్టి మీ రెగ్యులర్ డైట్ లో వెజిటబుల్ లేదా ఫ్రూట్ సలాడ్స్‌ను తీసుకోవాలి.

### ఆసియా కప్ మనదే..

# హాకీ ఫైనల్లో చైనాపై విజయం




కకామిగహర (జపాన్): హాకీలో భారత అమ్మాయిలు అదరగొట్టారు. ఆసియా కప్ ఫైనల్లో షుటౌట్‌లో 5-4 తేడాతో చైనాను ఓడించి ట్రోఫీని సొంతం చేసుకున్నారు. ఆదివారం జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఈ మ్యాచ్ ముగిసే సమయానికి ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. దీంతో షుటౌట్ తప్పనిసరైంది. ఈ విజయం ద్వారా 2009లో చైనా చేతిలో ఎదురైన ఓటమికి భారత్ బదులు తీర్చుకుంది. చైనాపై గెలవడం ద్వారా భారత్ వచ్చే ఏడాది జరగనున్న వరల్డ్ కప్‌కి అర్హత సాధించింది. గత కొంత కాలంగా చెప్పుకోదగ్గ విజయాలు సాధించలేకపోతున్న భారత మహిళల జట్టు 2004 తర్వాత ఆసియా కప్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఆ ఏడాది సొంత గడ్డపై భారత్ 1-0 తేడాతో జపాన్‌పై గెలుపొందింది. ఆదివారం జరిగిన ఫైనల్లో నవజ్యోత్ కౌర్ గోల్ సాధించడంతో తొలి అర్ధ భాగంలో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. కౌర్ 25వ నిమిషంలో గోల్ చేయగా, చైనాకు చెందిన టియాన్‌టియాన్ 47వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలవడంతో స్కోరు సమమైంది. ఫలితం తేలకపోవడంతో షుటౌట్ తప్పనిసరైంది. షుటౌట్‌లోనూ ఇరు జట్లు 4-4తో సమంగా నిలిచాయి. భారత్ ఐదు వరుస షాట్లను గోల్స్‌గా మలవగా.. చివరి షాట్‌ను చైనా మిస్సయ్యింది. దీంతో 5-4 తేడాతో భారత్ విజయాన్ని సొంతం చేసుకుంది.

## వరద బాధితుల కోసం వైద్య బృందాలు

### పళనిస్వామి

చెన్నై: వరద బాధితులకు సేవలు అందించడానికి తమిళనాడులోని వివిధ ప్రాంతాలకు మొత్తం 601 వైద్య బృందాలను పంపినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పళనిస్వామి తెలిపారు. ఇప్పటికే 401 వైద్య బృందాలు చెన్నై, కాంచీపురం, తిరువళ్లూర్, నాగపట్టణం తదితర ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నట్లు ఆదివారం ఆయన చెప్పారు. తాజాగా 200 వైద్య బృందాల్ని పంపినట్లు పేర్కొన్నారు. వీరంతా వర్షాల ప్రభావం వల్ల అనారోగ్యానికి గురైన వారికి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఒంట్లో ఏ మాత్రం కలతగా అనిపించినా ప్రజలు దగ్గర్లోని వైద్య శిబిరాల్ని ఆశ్రయించాలని పళనిస్వామి కోరారు.

### విరాట్ కోహ్లికి

# సచిన్ స్పెషల్ బర్త్ డే విషెస్




న్యూఢిల్లీ : ప్రస్తుత క్రికెట్లో తిరుగు లేని ఆటతో రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్న విరాట్ కోహ్లికి క్రికెట్ దేవుడు సచిన్ టెండుల్కర్ ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాడు. నవంబర్ 5న 29వ జన్మదినం జరుపుకొంటున్న కోహ్లికి బర్త్ డేను మరింత స్పెషల్‌గా మార్చాడు. సచిన్ ఆటను చూస్తూ పెరిగిన విరాట్.. అతడు నెలకొల్పిన రికార్డుల్ని బద్దలు కొట్టే దిశగా వేగంగా దూసుకెళ్తున్నాడు. ఇటీవలే వన్డేల్లో 32 శతకాలు పూర్తి చేసుకున్న కోహ్లి.. సచిన్ సాధించిన అత్యధిక శతకాల రికార్డుకు మరో 17 సెంచరీల దూరంలో నిలిచాడు. ఓవరాల్‌గా 49 సెంచరీలు చేసిన విరాట్.. మరో ఆరేడేళ్లు క్రికెట్ ఆడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అదే జరిగితే వన్డేల్లోనే కాదు సచిన్ నెలకొల్పిన వంద శతకాల రికార్డును కూడా అతడు అధిగమిస్తాడు.

సచిన్ అంటే విరాట్ కోహ్లికి ఎనలేని అభిమానం. అతణ్ని ఎంతో ఆరాధిస్తాడు. 2011 వరల్డ్ కప్ సాధించాక.. విరాట్ తన ఆరాధ్య క్రికెటర్‌ను భుజాల మీద ఎత్తుకొని తిరిగాడు. అంచెలు అంచెలుగా ఎదుగుతూ జట్టులో కీలక ఆటగాడిగా మారాడు.

ఫిట్‌నెస్ విషయంలో ఇతర ఆటగాళ్లకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. దూకుడైన ఆటతీరుతో క్రికెట్‌పై తనదైన ముద్ర వేస్తున్న విరాట్ కోహ్లికి సచిన్ తనదైన శైలిలో బర్త్ డే విషెస్ చెప్పాడు.

# సిరాజ్.. మరేం ఫర్వాలేదు: బుమ్రా




రాజ్‌కోట్: భారత కొత్త పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జస్ప్రీత్ బుమ్రా అండగా నిలిచాడు. అతడు తన పొరపాట్ల నుంచి నేర్చుకుంటాడని పేర్కొన్నాడు. హైదరాబాద్ ఆటగాడు సిరాజ్ న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మ్యాచ్‌లో కేన్ విలియమ్సన్ వికెట్ తీసిన అతడు మొత్తం 53 పరుగులిచ్చాడు.

ఫర్వాలేదు

ఫర్వాలేదు. సిరాజ్‌కిది తొలి మ్యాచ్. క్లిష్టమైన వికెట్‌పై బౌలింగ్ చేయడం ఎప్పుడూ కష్టమే. అతడు కొత్త జట్టులోకి వచ్చాడు. సర్దుకోవడానికి కాస్త సమయం పడుతుంది. తన పొరపాట్ల నుంచి తప్పకుండా నేర్చుకుంటాడు. మన బౌలింగ్‌లో బ్యాట్స్‌మెన్ షాట్లు కొడుతుంటే దాన్నుంచి మనం చాలా నేర్చుకుంటాం. ఈ అనుభవంతో తర్వాతి మ్యాచ్‌లో అతడు కుదురుకుంటాడని నాకు అనిపిస్తోంది. మేం సిరాజ్‌లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తున్నాం. రాజ్‌కోట్ పిచ్ చాలా భిన్నంగా ఉంది అని బుమ్రా అన్నాడు.

# అనారోగ్యానికి జీవనశైలే కారణం

## ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



విజయవాడ: జీవనశైలిలో మార్పులే దేశంలో తీవ్ర అనారోగ్య పరిస్థితులకు కారణమని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు హెచ్చరించారు. కృష్ణా జిల్లా ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తినే తిండి, చేసే పనుల్లో తీవ్రమైన వ్యత్యాసాల కారణంగా తెలియని రోగాల బారిన ప్రజలు పడుతున్నారని అన్నారు. ఈ సమయంలో ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సేవలందించే అవకాశాలు ఉండవని వెంకయ్యనాయుడు అన్నారు. దేశంలో ప్రతి 1700 మందికి ఒక వైద్యుడు ఉన్నాడని, ఇది దేశంలో ఇంకా వైద్య విద్య అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోందని తెలిపారు.

ఉప రాష్ట్రపతిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పటికీ.. తనకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, సేవ చేయడం ఎక్కువ ఆనందాన్ని ఇస్తోందని చెప్పారు. సమాజంలో చైతన్యం కలిగించడమే ప్రధాన ఉద్దేశంగా పనిచేస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ సేవలను ఆయన అభినందించారు. నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు స్వర్ణభారత్ ట్రస్ట్ అనేకం నిర్వహిస్తున్న విషయం తనకు ఎంతో తృప్తిని ఇస్తోందని తెలిపారు. సామాజిక సేవలో తన కుమార్తె ముందుండడం గర్వంగా ఉందని చెప్పారు.

ఈ శిబిరంలో పాల్గొనేందుకు పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున వచ్చారు. ఇప్పటికే నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమానికి మంత్రులు కామినేని, దేవినేని ఉమా హాజరయ్యారు.

# ట్రంప్ పగటి కలలు కంటున్నావా..

### ఉత్తర కొరియా!



కాలిఫోర్నియా : గత ఏడాది కాలం నుంచి అమెరికా, ఉత్తర కొరియాల మధ్య సాగుతోన్న మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసియా-పసిఫిక్ పర్యటన నేపథ్యంలో కొరియా ద్వీపకల్పంలో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. చర్చల అవకాశాన్ని తోసిపుచ్చుతూ, తమ అణ్వాయుధ సామర్థ్యాన్ని పెంచుకుంటామని అమెరికాను ఉత్తర కొరియా తాజాగా హెచ్చరించింది. అధ్యక్ష హోదాలో డొనాల్డ్ ట్రంప్ తొలిసారి ఆసియా పర్యటనకు శుక్రవారం బయల్దేరడంతో ఉత్తరకొరియా నుంచి అణ్వాయుధ, క్షిపణి ముప్పు మరింత పెరిగింది. జపాన్ పర్యటన తర్వాత ట్రంప్ మంగళవారం దక్షిణ కొరియా చేరుకుంటారు. అంతర్జాతీయ ఆంక్షలకు లొంగిపోయి ఉత్తరకొరియా తన అణ్వాయుధాలను నిర్వీర్యం చేసుకుంటుందనే భ్రమల్లో అమెరికా ఉందని ఉత్తరకొరియా అధికారిక వార్తా సంస్థ కేసీఎన్ఏ ఓ కామెంట్ చేసింది.

అంతేకాదు అమెరికా పగటి కలలు కనడం మానుకోవాలని సూచించింది. తమ పట్ల శత్రుత్వ వైఖరిని అమెరికా మార్చుకోకపోతే ఆత్మ రక్షణ కోసం అణ్వాయుధాలకు మరింత పదును పెడతామని ఘాటుగా హెచ్చరించింది. మరోవైపు దక్షిణ కొరియా జాతీయ అసెంబ్లీలో ట్రంప్ ప్రసంగిస్తారని, ఉభయులకూ ముప్పు నేపథ్యంలో ఉమ్మడి పరిష్కారాన్ని కోరతారని వైట్‌హౌస్ తెలిపింది.

ఉత్తరకొరియా దూకుడుకు అడ్డుకట్టవేయడంలో విఫలమైతే పరిస్థితి చేయిదాటిపోయే అవకాశం ఉందని దక్షిణ కొరియావాసులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నగరం సియోల్ శనివారం ట్రంప్ వ్యతిరేక, అనుకూల మద్దతుదారుల ర్యాలీలతో హోరెత్తింది. కొరియా ద్వీపకల్పాన్ని ట్రంప్ యుద్ధ భూమిలోకి నెడుతున్నారని రాసిన బ్యానర్లతో 500 మంది ఆందోళనకారులు ర్యాలీ నిర్వహించారు. నో ట్రంప్.. నో వార్ అంటూ నినాదాలు చేశారు. కొందరు ట్రంప్ వేషధారణలో నాజీల యూనిఫామ్ ధరించి నిరసన తెలిపారు. మరోవైపు 100 మంది ట్రంప్ మద్దతుదారులు కొరియాలోకి స్వాగతం..ట్రంప్‌పై మాకు నమ్మకం ఉంది అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.

### ఒలింపిక్ చాంపియన్

# సంచలన నిర్ణయం



మాస్కో : ఒలింపిక్ చాంపియన్, రష్యా జిమ్నాస్ట్ మార్గరిటా మామున్ సంచలన నిర్ణయం తీసుకుంది. కేవలం 22 ఏళ్ల వయసులో కెరీర్‌కు గుడ్ బై చెప్పింది. ఈ విషయాన్ని మార్గరిటా కోచ్ ఇరినా వైనర్ ఉస్మనోవా రష్యా మీడియా సంస్థ టాస్‌కు తెలిపారు. 'మామున్ కెరీర్ క్ స్వస్తి పలికారు. ఇక ఆమె పోటీలో పాల్గొనదు. క్రీడల్లో ఆమె పోరాటం ముగిసింది' అంటూ ఇరినా వెల్లడించారు.

గతేడాది (2016) బ్రెజిల్ లోని రియో డీ జనీరోలో జరిగిన రిథమిక్ జిమ్నాస్టిక్ పోటీలో దేశానికే చెందిన యానా కుర్ద్‌వత్సేవాను ఓడించి పసిడి పతకాన్ని సగర్వంగా అందుకుంది మార్గరిటా మామున్. 2000 నుంచి జరుగుతున్న జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లలో కనీసం ఓ పసిడిని తన ఖాతాలో వేసుకుంది మార్గరిటా. రష్యా-బంగ్లాదేశ్ దంపతులకు మాస్కోలో జన్మించిన ఈ ఒలింపిక్ చాంపియన్.. ఏడు ప్రపంచ చాంపియన్ షిప్ స్వర్ణాలు సాధించింది. కెరీర్‌లో ఓవరాల్‌గా 28 స్వర్ణాలు, 13 రజతాలు, ఓ కాంస్యంతో జిమ్నాస్టిక్స్ లో తనకు తిరుగులేదని నిరూపించుకుంది రష్యా జిమ్నాస్ట్. ఆమె ఆకస్మిక నిర్ణయంపై క్రీడా విశ్లేషకులు షాక్‌కు గురయ్యారు.

# ఆసియా బాక్సింగ్ సెమీస్‌కు సరిత, సోనియా



హోచిమిన్ సిటీ (వియత్నాం): ఆసియా మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు ఖాయం అయ్యాయి. ప్రపంచ మాజీ ఛాంపియన్ ఎల్ సరితా దేవీ (64 కిలోలు), ప్రపంచ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత సోనియా లేథర్ (57 కిలోలు) వారి విభాగాల్లో సెమీ ఫైనల్‌కు చేరుకున్నారు.

ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఆరు సార్లు పతకం సాధించిన సరిత క్వార్టర్ ఫైనల్లో ఉజ్బెకిస్థాన్ బాక్సర్ ముఫ్తునకోన్ మెలీవాను చిత్తుచేసింది. కజక్‌స్థాన్ అమ్మాయి నజిమ్ ఇషనోవాను సోనియా కంగుతినిపించింది. సరిత తన ప్రత్యర్థిపై పిడిగుద్దుల వర్షం కురిపించింది. పూర్తిగా ఆధిపత్యం చలాయించింది. ఐతే చివరి మూడు నిమిషాలు ఇద్దరూ చావోరేవో అన్నట్టు పోరాడారు. మరో బాక్సర్ సోనియాకు విజయం సులభంగా దక్కలేదు. ప్రత్యర్థి నుంచి సవాల్ ఎదురైంది. ఎంసీ మేరీకోమ్ (48 కిలోలు), ప్రియాంక చౌదరి (60 కిలోలు), శిక్ష (54 కిలోలు) వారి విభాగాల్లో సెమీస్‌కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే.

# డీసీసీడీఎల్‌లో వాటా విక్రయానికి గ్రీన్‌సిగ్నల్




న్యూఢిల్లీ: డీఎల్‌ఎఫ్ సైబర్ సిటీ డెవలపర్స్‌లో 33 శాతం వాటాను సింగపూర్‌కు చెందిన ఫండ్ సంస్థ జీఐసీకు విక్రయించేందుకు ది కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో డీఎల్‌ఎఫ్ సైబర్ సిటీ డెవలపర్స్‌లో రూ.8,900 కోట్ల విలువైన వాటా విక్రయానికి మార్గం సుగమ మైంది.

ఈ డీల్‌లో భాగంగా జీఐసీ అనుబంధ సంస్థ రెకో డైమండ్ డీఎల్‌ఎఫ్ సైబర్‌సిటీ డెవలపర్స్ ( డీసీసీడీఎల్)లో 33.34శాతం వాటా కొనుగోలు చేస్తుంది. ఈ వాటాలు మొత్తం రాజధాని ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ఏజెన్సీస్, బులంద్ కన్సల్‌టెంట్, సిద్ధాంత్ హౌసింగ్ సంస్థలకు చెందినవి. ఈ డీల్‌కు సంబంధించి సీసీఐ నుంచి నవంబర్ 3వ తేదీన అనుమతులు వచ్చినట్లు డీఎల్‌ఎఫ్ బీఎస్ఈ ఫైలింగ్‌లో పేర్కొంది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com